ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 28 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 230 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు**

హైదరాబాద్,డిసెంబర్ 27(ప్రజాజ్యోతి): పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ

మిగతా1 2లో..

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

జనవరి 2 నుంచి పరీక్షల నిర్వహణ

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ

మిగతా 2లో..

# మౌనమే మన్మోహన్ సమాధానం

## విమర్శలకు..పనితనంతో జవాబు

## చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి

**రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పనిచేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో. అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు.**

న్యూఢిల్లీ,డిసెంబర్27(ప్రజాజ్యోతి): 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తిచేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో

మిగతా 2లో..





## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

- ఇంటికి వెళ్లి నివాళిఅర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితరుల శ్రద్ధాంజలి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

న్యూఢిల్లీ,డిసెంబర్27(ప్రజాజ్యోతి): భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళు లర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ

మిగతా 2లో..

## నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

- దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు
- మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం
- సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం
- మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి
- ఖర్గే, తదితరులు శ్రద్ధాంజలి
- నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం

న్యూఢిల్లీ,డిసెంబర్27(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకున్నారు.ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్

మిగతా 12లో..

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

- పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి
- మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం
- వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి
- నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్
- మాజీ ప్రధాని మృతికి నివాళిగా బంద్



న్యూఢిల్లీ,డిసెంబర్27(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి

మిగతా 12లో..

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

- తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కేసీఆర్ ప్రకటన
- మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
- ఘనంగా నివాళి అర్పించనున్న కేటీఆర్ బృందం
- కేసీఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం



హైదరాబాద్,డిసెంబర్27(ప్రజాజ్యోతి): మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి

మిగతా 12లో..

## తిరుమలలో తెలంగాణ పట్ల నిర్లక్ష్యం

మంత్రుల సిఫార్సుల బేఖాతర్

అప్పట్లో పోరటపాటున శ్రీశైలం కోల్పోయాం

మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



శ్రీశైలం,డిసెంబర్27(ప్రజాజ్యోతి): తిరుమలలో తెలంగాణ భక్తులు జరుగుతున్న అసౌకర్యం, అవమానాలపై తెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని

మిగతా 12లో..

## మద్యం మత్తులో బైక్ ప్రమాదం

ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మృతి

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందారు. ఈ ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోరబండకు చెందిన ఆకాన్ష్, రఘుబాబు అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్ వెళ్తుండగా.. మాదాపూర్ 100 ఫీట్ రోడ్‌లోని పర్వత్ నగర్ చౌరస్తా సమీపంలో బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలిలోనే ఒకరు మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందినట్టు మాదాపూర్ పోలీసులు తెలిపారు. బైక్ నడిపిన యువకుడు మద్యం మత్తులో ఉన్నాడని, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.



## 31వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

- ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు..
- కేటీఆర్ మధ్యంతర బెయిల్ పొడిగింపు
- హైకోర్టులో విచారణ.. 31కి వాయిదా

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళు తున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్న మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి- మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళు లర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను



దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మౌనమే మన్మోహన్ సమాధానం



విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్ మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన ప్పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు.

తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు ఇచ్చేవారు.అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు. 'కొన్ని సందర్భాల్లో మీరు పని చేయడానికి నిరాకరించారని, మీ మంత్రులను నియంత్రించుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ స్పందన ఏంటని మన్మోహన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా. క్యాబినెట్ వ్యవస్థలో జరిగే అన్ని విషయాలను నేను బయటపెట్టలేను. సంకీర్ణ పాలనలో నెలకొనే పరిస్థితులు, ఇబ్బందులను దాటుకొని నేను చేయగలిగినంత ఉత్తమంగా పనిచేశానని బదులిచ్చారు. అయితే మన్మోహన్‌ను పదేపదే విమర్శించిన మోడీ మాత్రం.. ఇప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా ఉండడం గమనించవచ్చు.

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శు క్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి


విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబొయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేశ్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్‌పై బచ్చన్ ప్రశంసలు

ఆయనతో నన్ను పోల్చకండి

కౌన్‌బనేగా కరోడ్‌పతిలో అమితాబ్ వ్యాఖ్యలు

ముంబై,డిసెంబర్27(ప్రజాజ్యోతి): 'పుష్ప2'తో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఈ హీరోపై బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. బన్నీ గొప్ప ప్రతిభావంతుడని పేర్కొన్నారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి'లో ఓ కంటెస్టెంట్‌తో అల్లు అర్జున్ గురించి బిగ్ బీ మాట్లాడారు. అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి'. ప్రస్తుతం దీని 16వ సీజన్ ప్రసారమవుతోంది. దీని తాజా ఎపిసోడ్‌కు కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా వచ్చారు. ఆమె మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. దీనిపై అమితాబ్ స్పందిస్తూ..



'అల్లు అర్జున్ తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు. నేను కూడా అతడికి వీరాభిమానిని. ఇటీవల బన్నీ నటించిన 'పుష్ప: ది రూల్' విడుదలై మంచి విజయం సాధించింది. మీరు ఇంకా ఆ సినిమాను చూడకపోతే వెంటనే చూడండి. అతడు గొప్ప ప్రతిభావంతుడు. అతడితో నన్ను పోల్చొద్దు' అంటూ సరదాగా చెప్పారు. దీనికి ఆ కంటెస్టెంట్ స్పందిస్తూ.. 'కొన్ని సన్నివేశాల్లో మీ ఇద్దరి మేనరిజం ఒకేలా ఉంటుంది. ఈ షో వల్ల మిమ్మల్ని కలిశాను. ఏదోఒకరోజు అల్లు అర్జున్‌ను చూస్తే నా కల నెరవేరుతుంది' అని చెప్పారు. ఇక 'పుష్ప 2' ప్రచారంలో భాగంగా ముంబయిలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బన్నీ మాట్లాడుతూ.. అమితాబ్ అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. ఆయన ఎన్నో సంవత్సరాల నుంచి ఇండస్ట్రీలో స్టార్‌గా ఉన్నారని.. ఎంతోమంది నటీనటులకు ఆయన స్ఫూర్తి అని చెప్పారు. అమితాబ్ సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను ముందుకువెళు న్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియో షేర్ చేసిన అమితాబ్.. అల్లు అర్జున్ పనితీరుకు తాను అభిమానినని పోస్ట్ పెట్టారు. ఎన్నో మంచి విజయాలు అందుకోవాలని కోరారు. దీనికి బన్నీ రిప్లై పెడుతూ.. 'మీరు మా సూపర్ హీరో. మీనుంచి ఇలాంటి ప్రశంసలు నమ్మలేకపోతున్నా. నాపై మీకున్న ప్రేమకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

### రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన.. ర్యాలీలు, ధర్నాలతో నిరసన ధ్వని
### కూటమి ప్రభుత్వం హామీని మరచిందని విమర్శలు
### సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస

అమరావతి,డిసెంబర్27 : విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు.



విద్యుతు ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది.

ుష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉ న్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.

## డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ

**జన్నారం, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి న్యూస్):**
భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి మరియు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి పవిత్ర ఆత్మకు శాంతి



చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఈరోజు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం తెలిపి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ముజఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మిక్కిలినేని రాజశేఖర్, ఏనుగు సుభాష్ రెడ్డి, మచ్చ శంకరయ్య, దాముక కరుణాకర్, మామిడిపెల్లి ఇందయ్య, దుమల్ల రమేష్.దుర్గం లక్ష్మీనారాయణ, బాదావత్ సుధాకర్ నాయక్, సయ్యద్ ఇబ్రహీం, అల్లం వెంకట్రాజ్యం, శంకర్ గౌడ్, దుర్గం గంగాధర్, లక్ష్మి, ఎల్ల లావణ్య, గాజుల సత్తయ్య, మల్కా లక్ష్మణ్, మౌలానా, హజార్, గంగన్న యాదవ్, షాకీర్ అలీ, మందాడి ననేశ్వర్, అబ్దుల్ ముజ్జు, ఆకుల రాకేష్ గౌడ్, జిలకర గంగన్న, దుమల్ల ప్రవీణ్, కానుగంటి రాజన్న, కటుకూరి రమేష్, బండారు స్వామి, పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బెజ్జూర్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి నేంబర్ అర్షద్ హుస్సేన్




మాట్లాడుతూ మాజి ప్రదాని మన్మోహన్ సింగ్ గొప్ప వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కారి రమేష్,ఉమ్మరి లింగయ్య,రంగు సురేష్ గౌడ్,జంగిటి సత్యనారాయణ,జలపతి,జంగిటి మల్లేష్,సల్మాన్ ఖాన్,ఇగురపు వెంకటేష్,గుమ్ముల శ్రీనివాస్,కుమ్మరి పొశం,మూస అరుణ్,చటారి బక్కన్న,ఇద్రిస్,రాకేష్,బ్రమ్మయ్య,మేర రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు జన్నారం వర్తక సంఘం నాయకులు నివాళులు

**ప్రజా జ్యోతి న్యూస్**
మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా పట్టణంలోని వ్యాపారస్తులు దుకాణాలను



మూసివేశారు. మన్మోహన్ చిత్రపటానికి వారు నివాళులు అర్పించారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వామన్ కుమార్, జక్కు రమేష్, కోశాధికారి శివరామకృష్ణ, మాజీ జడ్పిటిసి చంద్రశేఖర్, సభ్యులు ఉన్నారు.

## మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి కాంగ్రెస్ శ్రేణులు నివాళులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి)**
బెల్లంపల్లి నియోజక వర్గంలో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయం లో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కన్వీనర్ నాతరి



స్వామి, టీపీసీసీ మెంబర్ చిలుముల శంకర్, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మల్లారపు చిన్న రాజం, జిల్లా జనరల్ సెక్రటరీ గెల్లి జయరాం, అఫ్జల్ బాయ్, నయీం బాయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సుంకిడీ లో మాజీ ప్రధాని మ న్మోహన్ సింగ్ కు ఘణ నివాళి

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):**
భారత మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ కీ శుక్రవారం తలమడుగు మండలం సుంకి డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆ ధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. గాడిదప్పిన ఆర్థిక వ్యవస్థను ఆర్థిక సంస్కరణలు చేపట్టి అందరి మన్ననలు పొం దారని మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తన హ యాంలోనే ఇచ్చార న్నారు. ఉపాధి హామీ, సమాచార హ క్కుచట్టం, విద్యా హక్కు, ఆహా ర భద్రత చట్టం,ఆధార్ కార్డు ఏకకాలంలో రైతులకు పంట రుణమాఫీ చేసిన ఘనత ఆ యన దన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ కళ్యా ణం రాజేశ్వర్, మాజీ జెడ్పిటిసి పుల్లారపు బాబన్న, మాజీ ఎం పిటిసిలు వెంకన్న యాదవ్, ర మేష్ రెడ్డి, మార్కెట్ మాజీ డైరె క్టర్ గంగారెడ్డి, రామ్ చందర్రా వు, మాజీ సర్పంచ్ లస్మన్న, సుంకిడి విలాస్, రావుల నారా యణ, నడిపేన్న,గంగారాం, మోహన్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## జనహిత అన్నపూర్ణ 304 వ సారి అన్నదానం

### అమ్మక్క 11 వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం.

**బెల్లంపల్లి, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి)**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 304 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత



సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 304 వ సారి దాతల కోరిక మేరకు దాత బెల్లంపల్లి పట్టణం బాబు క్యాంప్ బస్తీ నివాసి పుట్నాల మల్లయ్య సతీమణి కీ. శే. బన్నే అమ్మక్క 11 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుమారుడు కోడలు బన్నే చందు-భాగ్యలక్ష్మి దంపతులు, మనుమరాండ్లు అక్షయం, లక్ష్మి ప్రసన్న, అన్విత, మనుమడు అవినాష్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి



తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత బన్నే చందు, కౌన్సిలర్ నీలి కృష్ణ జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, విజ్జిగిరి శ్రీనివాస్, సాయి ఈశ్వర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్.ఎస్.పి...

**బెజ్జూర్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి)**
మండలంలోని అందులగూడ గ్రామానికి చెందిన తోర్రం వేంకటలక్ష్మీ మరణించడంతో శనివారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో సరియైన వసతులు లేక విద్యార్థులు చని పోతున్నారని ,విద్యార్థులు మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్పి ఫైర్ అయ్యారు.
గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో పర్యటించారు . కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో ఆర్.ఎస్.పి ఫోన్లో మాట్లాడారు. న్యాయం చేయాలని కోరారు. విద్యార్థి మృతికి ప్రభుత్వం ఇప్పటివరకు ఎక్స్గ్రేషియా చెల్లించలేదని, ఒకరికి ఉద్యోగం 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి, వారం రోజులైన హామీ నెరవేర్చలేదన్నారు. హాస్టల్లో వసతులు లేక విద్యార్థులు మరనిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ,మంత్రి, ముఖ్య మంత్రి పట్టించుకోవడం లేదన్నారు. హైదరాబాదులోని ధనిక రేవతికి ఒక న్యాయం, కొమురం భీం జిల్లాలోని వెంకటలక్ష్మికి పేద విద్యార్థులకు మరొక న్యాయమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 54 మంది విద్యార్థులు చనిపోయిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థుల కుటుంబాలకు న్యాయమయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. విద్యార్థులకు కుటుంబాలకు న్యాయమయ్యే వరకు పోరాడుతామని అన్నారు.



కొమురం భీం జిల్లాలో ముగ్గురు విద్యార్థులు చనిపోయిన, హాస్టల్లో సరియైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్లనే విద్యార్థులు చనిపోతున్నారని హాస్టల్లో హెల్త్ సూపర్వైజర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని విద్యార్థుల మరణం పై ఒక కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వేంట నాయకులు రాంప్రసాద్. సలీం.ఖజామియ.రాజ్ కూమార్.బుససారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ కు శ్రద్ధాంజలి

**వాంకిడి, డిసెంబర్ 27( ప్రజా జ్యోతి )**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం భారత దేశం మాజీ మంత్రి ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి స%శీ%తాపంగా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ద విహార్ లో శుక్రవారం భారతీయ బౌద్ధ





మహాసభ,అంబేద్కర్ యువజన సంఘం,సిద్దార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు.మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, ఫులే అంబేద్కర్ బుద్ద వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు ,బి ఎస్ ఐ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే,ప్రధాన కార్యదర్శి విలాస్ కొబ్రాగడే,సమాజ అధ్యక్షులు మహత్మే రాజేంద్ర ప్రసాద్,అంబేద్కర్ యువజన సంఘం ఉపా అధ్యక్షులు దుర్గం హంస రాజ్,దుర్గం శ్యామ్ రావు,(డొండుజి),నాయకులు ఉప్రే రోషన్, రాంతెకే ప్రతాప్, రమేష్ డోన్ గ్రే , గేడామ్ హిరిశాన్,దుర్గం కిరణ్, చునార్కార్ శివాజీ, నూతన్, రమేష్,జైపాల్,సోను,దుర్గం సంతోష్, కే.తిరుపతి,చంద్రమణి,వివేక్, దుర్గంపోచాలు, అశోక్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ఎంపీ పై అనుచిత వాక్యాలు చేసిన బిఆర్ఎస్ నేత పై కేసు

**బెల్లంపల్లి, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**
పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పై అనుచత వ్యాఖ్యలు చేస్తూ వాటిని ఫేస్బుక్ ,



వాట్సాప్ గ్రూప్ ల లో పంపిస్తున్న బిఆర్ఎస్ నాయకులు పై కేసు నమోదు చేస్తున్నట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి, బిఆర్ఎస్ నేతలు రవీందర్ రెడ్డి అసభ్యంగా అవమానపరిచి వివిధ వర్గాల మధ్య రెచ్చగొట్టే విధంగా పోస్ట్ లు పెట్టారని ఫిర్యాదు చేశామన్నారు.

## ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్

- -దేశ ప్రధానిగా పాలనలో తనదైన ముద్ర
- -ఆధునిక ఆర్థిక సంస్కరణల పితామహుడు డాక్టర్ మన్మోహన్ సింగ్
- -సరళతరమైన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి
- -ఆర్థిక రాజనీతిజ్ఞుడు సౌమ్యుడు
- -అట్టడుగు ఆర్థిక వ్యవస్థను అమాంతం పెంచిన ఆర్థిక వేత్త
- -భారత జాతి ముద్దుబిడ్డ మన్మోహనుడు
- -దేశానికి అందించిన సేవలు మరువలేనివి
- -ఓ గురువు నాయకుడు దార్శనికుడు
- -నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం
- -ఓ మన్మోహన అందుకో ఇవే మా ఘన నివాళులు
- -బోథ్, ప్రాంత ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు

**బోథ్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**
బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి బోథ్ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూదేశంలో నూతన ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు. అలాగే అట్టడుగు స్థాయిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను అమాంతం శిఖరం పై నిలబెట్టిన ఘనత ఆయనదేనని తెలిపారు. ఆధునిక ఆర్థిక సంస్కరణ రూపశిల్పి ఈ దేశ జాతి ముద్దుబిడ్డ గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోవడం దేశానికి తీరనిలోటని తెలియజేశారు. ముఖ్యంగా దేశంలో మిశ్రమ ఆర్థిక విధానాలను తీసుకువచ్చి





ప్రభుత్వ ప్రైవేటు పెట్టుబడులే కాకుండా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకువచ్చి దేశీయ మార్కెట్లను కాపాడిన ఆర్థిక రాజనీతజ్ఞుడు దివంగత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని చెప్పారు. అంతేకాకుండాప్రత్యేక తెలంగాణ రాష్ట్రంతో పాటు,దేశంలో కరువు వలసల నివారణకు ఉపాధి హామీ చట్టాన్ని, పోషకాహార లోపం లేకుండా ఆకలి చావులు ఉండవద్దని ఆహార భద్రత చట్టాన్ని, తీసుకువచ్చిన ఘనత మన్మోహన్ సింగ్ దేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టాన్ని అమలు చేశారని, పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి దేశంలో నూతన సంస్కరణలను తీసుకువచ్చింది వారి హయాంలోని గుర్తు చేసుకున్నారు.మన్మోహన్ సింగ్ గారు లేని లోటు భారత ప్రజలతో పాటు అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, మాజీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, తాజా మాజీ ఎంపిటిసిలు చట్ల ఉమేష్, షేక్ నాజర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, భోజన్న, షేక్ షాకీర్, గట్ల గంగాధర్, ఉమేష్, పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థికవేత్త మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్ కు అశ్రు నివాళి

### కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో ప్రజాసేవాభవన్ లో సంతాప సభ
### పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రె స్ శ్రేణులు
### మన్మోహన్ చిత్రపటానికి పూల మాలలువేసి శ్రద్ధాంజలి ఘ టించిన నేతలు
### దేశానికి ఆమహనీయుడు అందించిన సేవలు అమోఘం
### కొనియాడిన నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):**
నిజాయితీకి, నిబద్ధత కు, నిరా డంబరతకు నిలువుటద్దం ఆర్థి కవేత్త మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయ



న క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ ఆవరణలో సంతా ప సభ ఏర్పాటు చేసి పెద్ద ఎ త్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణుల తో కలసి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అశ్రు నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవం తున్ని ప్రార్ధిస్తున్నా మన్నారు. నేడు తన లాంటి ఎంతో మంది రైతు బిడ్డలు వ్యాపార వేత్తలు గా ఎదగడానికి కారణం ఆయ న న సంస్కరణలే అన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్న వేళ ఆర్థిక మంత్రిగా తన దైన శైలిలో పలు ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టిన మేధావి అని కొనియాడారు. దేశాన్ని లైసెన్స్ రాజ్ నుండి సంస్కరణలవైపు మళ్లించిన గొప్ప నేత అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీతో పాటు దేశానికి పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ప్రొఫెసర్ గా , ఎకనామిస్ట్ గా ,రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా ,ఆర్థిక శాఖా కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గా, యూజీసీ చైర్మన్ గా, ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఎనలేని సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మన్మోహన్ సింగ్ అని గుర్తు చేసారు. దేశ జీడీపీ 3శాతం గా దేశం క్లిష్ట పరిస్థితిలో ఉ న్నప్పుడు ఆనేక ఆర్థిక సంస్కరణలతో వృద్ధి రేటును పరుగులు పెట్టించిన ఆర్థిక మేధావి అన్నారు. దేశంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన మహానుభావుడన్నారు.ఆయన మృతికి సంతాపగా ఏడు రోజులు సంతాపదినాలుగా పాటిద్దామన్నారు. అనంతరం సభలో పలువురు నేతలు దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్, సయీద్ ఖాన్ ,పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,నాయకులు గిమ్మ సంతోష్ రావు,మునిగేల నర్సింగ్,లోక ప్రవీణ్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్,బండారి సతీష్,ఆవుల వెంకన్న,సంద నర్సింగ్,రామ్ కుమార్,భూమన్న,లక్ష్మణ్,షేక్ ఇమ్రాన్,జాఫర్ అహ్మద్,నాయకుడు ఎం. ఏ షకీల్,సహీద్ ఖాన్,పోరెడ్డి కిషన్,కొండూరి రవి,అల్చెట్టి నాగన్న,షేక్ మన్సూర్,పూసం ప్రభాకర్,ఎం. ఏ కయ్యుమ్,దుర్గం శేఖర్,బండారి చిన్నయ్య,సయ్యద్ సుజాత్ అలీ మహిళా నాయకురాలు గైదానే లత,శ్రీలేఖ ఆదివాసీ,నేరెళ్ల లక్ష్మి,ప్రేమల,శారదా,గంగామణి,ఉమా మహేశ్వరి,షబానా బేగం భారీ సంఖ్యలో నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని చాటుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**
సోన్ మండలం కడ్తాల్ గ్రామ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో





నిర్మల్ పట్టణానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమండ్ అలీ అయ్యప్ప స్వాములకు శుక్రవారం అన్నదానం చేశారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గురుస్వామి నర్సారెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తదితరులున్నారు.

# భారత మాజీ ప్రధానికి ఘననివాళులు



కొత్తగూడ డిసెంబర్27(ప్రజాజ్యోతి): తేదీ డిసెంబర్ 26 సాయంకాలం ఆర్థిక సంస్కరణల రూపకర్త, భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ వారు అనారోగ్యంతో కాలం చెందారు నేడు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య వారు మాట్లాడుతూ... ఆర్థిక సంస్కరణలు మరియు వృద్ధిడాక్టర్ మన్మోహన్ సింగ్ 1991లో ఆర్థిక మంత్రిగా ఆ తర్వాత ప్రధానమంత్రిగా పరివర్తన చెందిన ఆర్థిక సంస్కరణల ద్వారా గుర్తించబడ్డారు భారతదేశము యొక్క సరళీకరణ ప్రక్రియలో అతని నాయకత్వం మార్కెట్ శక్తులను విడుదల చేసింది విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ప్రభుత్వ నియంత్రణను తగ్గించడం మరియు దేశం యొక్క ఆర్థిక అభివృద్ధిని గణనీయంగా పెంచింది అతని మార్గదర్శకత్వంలో భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించింది జిడిపి వృద్ధిరేటు 2010-11 లో 10,08/ చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకుంది ఇది స్వాతంత్ర తర్వాత అత్యధిక వృద్ధిని సూచిస్తుంది.భారతదేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి బాటలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ గారికి చెందుతుంది ఈ దేశానికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారు వారి లేని లోటును తీర్చలేము వారి సేవలను కొనియాడారు వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ.. నిమిషం మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో, చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి కొ త్తగూడ, రాజం సారంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గుమ్మడి సమ్మయ్య మాజీ సర్పంచ్ & ఆదర్శ రైతు మండల అధ్యక్షులు, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్,బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు, ముడిక సంతోష్ సీనియర్ నాయకులు, ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, ఈసం స్వామి మాజీ సర్పంచ్, బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, గుంటుక శ్రీనివాస్ మండలం నాయకులు, కట్రోజు బిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు,తోలం అనంతరావు, నోముల ప్రశాంత్ యాదవ్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి, శిరబోయిన కళ్యాణ్, సోలెం వెంకన్న, భానోత్ వినోద్ ఉమ్మడి మండలాల విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు, గొంది రాజు కాంగ్రెస్ పార్టీ ఎన్రోలర్, మెకానిక్ కృష్ణ, టెంటు వెంకన్న, టౌన్ సోషల్ మీడియా సిరిగిరి సురేష్, ఇర్ప వెంకన్న, మల్లెల లక్ష్మణ్, తదితరులు శ్రద్ధాంజలి ఘటించి ఘననివాళులు అర్పించారు.

## సమ సమాజ నిర్మాణమే సిపిఐ ధ్యేయం

* అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టుల పోరాటం
* సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్
* ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు



భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 27 .సమ సమాజ నిర్మాణమే ధ్యేయమని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ 100 సంవత్సరాల సందర్భాన్ని పురస్కరించుకొని అరుణ పతాకాన్ని ఎగురవేసి సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా కమ్యూనిస్టులు సిపిఐ పనిచేస్తుందని అన్నారు. ఈ 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో ఎన్నో పోరాటాలు నిర్వహించారని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు ఘనత సిపిఐకే దక్కిందన్నారు. అంతేకాకుండా స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పని చేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని, నిలువ నీడలేని ఎంతో మంది పేదలకు భూములు ఇండ్ల స్థలాలు ఇప్పించారని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కారల్ మార్క్స్ కాలనీ గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసవాసులందరికీ ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గుడిసెల ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైతే అర్హులైన వారు గుడిసెలు వేసుకొని వారికే ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఐ వార్డు కౌన్సిలర్ నూకల భూలక్ష్మి, సిపిఐ జిల్లా సమితి నాయకులు కొరిమి సుగుణ, నూకల చంద్ర మొగిలి, నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్,లోకిని రమేష్, గోనెల తిరుపతి,పీక రవి,యాకూబ్ పాషా,గోలి లావణ్య, స్వరూప, సంధ్య,స్వప్న, రజిత 500మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## 40వ డివిజన్‌లో ఇందిరమ్మ కమిటీ సమావేశం



వరంగల్ సిటీ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి) వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 40వ డివిజన్ ఉర్సు సిఆర్సి భవన్ లో డివిజన్ ఆఫీసర్ శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరమ్మ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గడ్డం స్రవంతి యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ ఈ డివిజన్ ని కొండా దంపతులకు ఆదర్శ డివిజన్ గా చూపెట్టే విధంగా సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు నిరుపేదలకు ఇండ్లు అందే విధంగా కృషి చేయాలన్నారు. అంతకుముందు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్తర్, పాల కుమారస్వామి, ఎండి మోహిన్ బిల్ కలెక్టర్ లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి, డిసెంబర్ 27 ,ప్రజా జ్యోతి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ యూత్ నాయకులు దాసరి శ్రీనివాస్ సోదరి శ్రీ విద్య - రాజేష్* వివాహ రిసెప్షన్ కార్యక్రమం శుక్ర వారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు జిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ , ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి సంతోష్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగపురి సోమన్నను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి. రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని శుక్రవారం ఇంటి వద్ద పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ అధ్యక్షులు మూణావత్ నరసింహ నాయక్,జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిబిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు సురేందర్ రావు టి.ఆర్.ఎస్ ప్రచార కార్యదర్శి సంతోష్ గౌడ్, మైలారం టిఆర్ఎస్ నాయకులు ఎల్లమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యం ఇవ్వాలి

*నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్



వరంగల్ సిటీ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ కోరారు. శుక్రవారం అజీమ్ ఆధ్వర్యంలో నగరంలోని పాపయ్య పేట చమన్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఇప్పుడు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే మరియు స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి ఇచ్చే 5 లక్షల స్కీములలో మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రతి డివిజన్ లో మా దివ్యాంగులకు రావాల్సిన 5% రిజర్వేషన్ ప్రకారంగా మాకు కేటాయించాలని కోరడం జరిగింది.మరియు అదేవిధంగా వరంగల్ జిల్లాలో సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు మన ఎంజీఎం హాస్పిటల్ లో 200 రూపాయలు తీసుకొని ట్రైన్ రాయితీ సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగేది. అయితే గత కొన్ని నెలల నుండి ఇలా తీసుకున్న సర్టిఫికెట్లు రైల్వేస్టేషన్ టికెట్ కౌంటర్లలో ఈ పాసులు చెల్లుబాటు కావడం లేదని అన్నారు. ఈ మధ్యనే ట్రైన్ రాయితీ పాసులు తీసుకున్న వారికి తిరిగి ఆ 200 రూపాయలును ఇస్తారా..లేదా.. వారికి మరో ట్రైన్ రాయితీ పాసులు ఇస్తారా అని దివ్యాంగులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా ఇప్పుడు కొత్తగా ట్రైన్ రాయితీ పాసులు తీసుకునే దివ్యాంగులు ఎక్కడ తీసుకోవాలో తెలియక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ మరియు ఎంజీఎం సూపరింటెండెంట్ ఇట్టి విషయంలో చొరవ తీసుకొని మా దివ్యాంగులకు ఈ పాసుల విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

## ప్రధానిగా చెరగని ముద్ర

*17వ డివిజన్లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి



వరంగల్ సిటీ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి): భారత మాజీ ప్రధాని, దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన మహానేత మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల శుక్రవారం గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధి వసంతాపూర్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పసునూరి సాల్మాన్ మాట్లాడుతూ భారత ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన గొప్ప ఆర్థిక వేత్త అని, భారత దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించిన మహానేత అని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు అనుముల నర్సింహ రెడ్డి, ఎండీ జూనీ, ఆకుల మధు, వడ్డే కోటేశ్వర్, తాటికాయలా క్రిష్టం రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత శ్రీనివాస్, బట్టమేకల భరత్, ఆకారపు రామ-రవి, వసంతాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సింగరపు రాజేష్ డివిజన్ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వంత పార్టీ గూటికి చేరిన నకిరేతు అశోక్

* గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



రాయపర్తి,డిసెంబర్ 27,ప్రజా జ్యోతి. సొంత గూటికి చేరిన నకిరేతూ అశోక్ కు శుక్రవారం గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.రాయపర్తి మండలంశి శివరామాపురం గ్రామంలో పార్టీ రైతు కమిటీ అధ్యక్షుడు ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరి అక్కడ పార్టీ విధానాలు నచ్చక మల్లి సొంత పార్టీ అయిన బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన ఇతనికి భవిష్యత్తు లో పార్టీ లో ముఖ్య పాత్ర వహించాలి అని సూచించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లోబి.అర్.ఏస్. మండల పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు మునావతు నరసింహనాయక్,మాజీ ఎంపీపీ అన్మిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మె

ఇనుగుర్తి డిసెంబర్ 27(ప్రజా జ్యోతి): మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ సిబ్బందుల జీతాలు గత ఎనిమిది నెలలుగా రాకపోవడంతో పంచాయతీ సిబ్బంది సమ్మెబాట పట్టారు.శుక్రవారం మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు టెంట్ వేసి టోకెన్ సమ్మెను నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలను విడుదల చేయాలని,వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు.పంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,పదవి విరమణ పొందిన తర్వాత 5 లక్షల రూపాయలను చెల్లించాలన్నారు.అదేవిధంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు,విధుల్లో మరణించిన లేదా అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.దీక్షలో కూర్చున్న పంచాయతీ కార్మికులకు సిఐటియు, ఏఐటియుసి,టియుసి,ఐఎఫ్టియు సంఘాలు మరియు బిఆర్ఎస్ నాయకులు మద్దతు నిలిపారు.ఈ కార్యక్రమంలో జల్లే జయరాజు,సోమారపు ఎల్లయ్య,బోళ్ళ రాములు,గోపాన్దాస్ ఎల్లయ్య,బూర యాకలక్ష్మి,పప్పుల ఉమ,గుజ్జునూరి ప్రసాద్,లింగాడపు దర్గయ్య, గుజ్జునూరిశయాకమ్మ,ఇసంపెల్లి సోమక్క, గుజ్జునూరి యాకయ్యలకు మద్దతుగా వివిధ సంఘా ల నాయకులు మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

* దేశానికి చేసిన ఎనలేని సేవలను గుర్తుచేసుకుంటూ రాయపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోశుక్ర వారం ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి గటించిన
* కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.



రాయపర్తి,డిసెంబర్ 27,ప్రజా జ్యోతి. ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్గా, ఆర్బీఐ గవర్నర్గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ యొక్క కార్యక్రమం లోకాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఏ .ఎం.సి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణ రెడ్డి,పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమా చార్యులు,మండల ముఖ్యనాయకులు, ప్రముఖులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొని మన్మోహన్ సింగ్ శ్రద్ధాంజలి గటించారు.

## ఏ.జీ.పీ గా నియమితులైన బల్ల మహేందర్ కు కాలనీవాసుల సన్మానం



భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 27. జి.ఎం.ఆర్ నందనం వెంచర్ లో నివసిస్తున్న అడ్వకేట్ బల్ల మహేందర్ , భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్గా నియమితులైన సందర్భంగా, జి.ఎం.ఆర్ కాలనీవాసులు వారి నివాసానికి వెళ్లి, బొకె అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లక్ష్మణ్ రావు, బాబురావు, తాత కుమార్ యాదవ్, తిరుపతి, దేవేందర్ రావు, దుర్గారావు ,రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి



వరంగల్ సిటీ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి): రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళి దంపతుల ఆదేశానుసారం నగరంలోని 42 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగశాయిపేటలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు అని అన్నారు. ఆర్థిక మంత్రిగా దివాలా అంచులకు చేరుకున్న భారత ఆర్థిక రంగానికి తన సంస్కరణలతో ఊతమిచ్చిన గొప్ప ఆర్థికవేత్త అని అన్నారు. ప్రధానిగా ఎలాంటి మచ్చ లేకుండా పరిపాలన అందించిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులందరూ మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సీనియర్ నాయకులు బోలుగొడ్డు సారయ్య, పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, జిల్లా మహిళా నాయకురాలు మంతెన సునీత, బోలుగొడ్డు అనిల్, ముత్తినేని రామ్మూర్తి, విలాసాగరం శ్రీనివాస్, మైనారిటీ నాయకులు సయ్యద్ బషీర్, జింక రమేష్, మునుకుంట్ల చంద్రమౌళి,శంకేశి అనిల్, ఆవునూరి కుమారస్వామి, రవి, పాలకుర్తి సుమన్, కంచె మల్లయ్య, వనం వేణు, గొడ సాంబయ్య, వడ్డే శిరీష్, మహిళా నాయకురాలు మమత, అంబటి రమ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రెండు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల విలీనంతో బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దాం




కొత్తగూడ డిసెంబరు28(ప్రజాజ్యోతి) హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య లు మాట్లాడుతూ..సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారు రూపొందించిన ప్రజా యుద్ధ పంథా ప్రతిఘటన పోరాటలను మరింత ముందుకు తీసుకుపోవడానికి మరింత బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి ఈ కలయిక, విలీనం దోహదపడుతుందనివారు అన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, రెండు న్యూ డెమోక్రసీ పార్టీల పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు కొట్టెం అచ్చన్న, గట్టి సురేందర్, యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, బుర్కా బుచ్చిరాములు, గజ్జి లింగన్న, పసునూరి రాజమల్లు, అడ్డూరి వెంకన్న, పివైఎల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కర్త అస్తమయం.. నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు...

ఇనుగుర్తి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి): భారత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హమంలోనే నెరవేరిందని,ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తు ప్రకటన చేశారని,దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చెందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిన గొప్ప ఆర్థిక వేత్త అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బైరు ఆశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్,గుజ్జునూరి బాబురావు,భూక్య వెంకన్న,మీటు నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్



నివాళులర్పించిన ఎమ్మెల్యే జీఎస్సార్.

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 27. స్వర్గీయ భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నివాళులర్పించారు. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్ పేరు ప్రఖ్యాతలు పొందారని అన్నారు. పీవీ నర్సింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మన్మోహన్ సింగ్ పూర్తిగా మార్చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా, విలక్షణ పార్లమెంటేరియన్ గా మన్మోహన్ సింగ్ సేవలు అందించారని తెలిపారు. వారి జీవితంలో ఎన్నో కీలక పదవులు అధిష్టించిన ఆయన సామాన్య జీవితం గడిపారని అన్నారు. మన్మోహన్ సింగ్ నిరాడంబరమైన కుటుంబం నుండి వచ్చి గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగారని అన్నారు. వివిధ ప్రభుత్వ పదవుల్లో పనిచేసిన ఆయన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈరోజు వారు లేని లోటు దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కౌన్సిలర్లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

### బుత్కూరి వెంకటరెడ్డి.

నడిగూడెం, డిసెంబర్ 27 ,ప్రజా జ్యోతి:
మన్మోహన్ సింగ్ లేని లోటు భారత దేశానికి తీరని లోటు , ఆయన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట రెడ్డి అన్నారు. శుక్రవారం మండల



కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేచి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన 2004 నుండి 2014 వరకు భారతదేశం యొక్క ప్రధానమంత్రిగా సేవచేసిన ఆయన భారతదేశం ఆర్థిక ఉద్ధరణ కోసం ఎంతో కీలకమైన వ్యక్తిగా గుర్తించబడ్డా రణి కొనియాడారు. ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లు గుండు శ్రీను, పందిరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మొక్క భిక్షపతి, బాణాల నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు లు మహేందర్, కాసాని వెంకన్న, పల్లపు శ్రీను, మౌలానా, గోపి నాద్, నరసయ్య, కాసాని బిక్షం, నాగరాజు, శ్రీరాముల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి శ్రద్ధాంజలి


నాంపల్లి, డిసెంబర్,27(ప్రజా జ్యోతి):
దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందిన విషయం విధితమే..శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి



రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూల వెంకటయ్య, మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి (రాజు),మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్, నాంపల్లి హనుమంతు, ఎదుల్ల రాములు, ఈద శేఖర్, సంగెం గణేష్, చిలువేరు బిక్షం, గాదెపాక రాజు, పన్నాల మల్లయ్య, పంగ కొండయ్య, జాల ముత్యాలు, పల్లె రామలింగం,యాదయ్య వెంకటయ్య, దేవత్ పల్లి కామిశెట్టి యాదయ్య, పెరుమళ్ళ ముత్యాలు, కోరే జయరాములు, కిష్టయ్య, చత్రపతి తదితరులు పాల్గొన్నారు.

## గౌరీజీ యువ పురస్కార్ అవార్డు అందుకున్న పరెడ్డిగూడెం గ్రామ వాసి

గరిడేపల్లి,డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):
గౌరీజీ యువ పురస్కార్ అవార్డుని గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కందుల ప్రపూర్ణ,కిషోర్ రెడ్డి దంపతులు నేషనల్ లేబర్ ఇన్స్టిట్యూట్ చీఫ్ అడ్వైజర్ ప్రజ్ఞా




పరాండే చేతుల మీదుగా అందుకున్నరు.బుధవారం సిద్దిపేటలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా గౌరీజీ యువ పురస్కార్ అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దశాబ్ద కాలంగా వీరు స్థాపించిన ఆశ్రీ సొసైటీ తరఫున సామాజిక సేవలో పేదలకు అన్న,వస్త్ర దానాలు,నిత్యవసర సరుకులు పేద విద్యార్థుల చదువు, వైద్యానికి ఆర్థిక సహాయం పలు రకాల సేవలను అందిస్తున్నందుకు గాను ఈ అవార్డును పొందారు.అవార్డు కింద 50 వేల రూపాయల నగదుతోపాటు ప్రశంశ పత్రాన్ని అందజేశారు.ఈ అవార్డు రావడం పట్ల మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ మచ్చ మధుకం

మిర్యాలగూడ, డిసెంబర్ 27,( ప్రజాజ్యోతి ):
నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా జాతీయ సంయుక్త కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ మచ్చ మధుకర్ నియమించబడ్డారు.శుక్రవారం ఎల్బీనగర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్,యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా ఫౌండర్ ప్రెసిడెంట్ డా జ్యోతిష్యర్ రెడ్డి గ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. మధుకర్ గతంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ వింగ్ రాష్ట్ర కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. సంస్థలో వీరు చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ సంయుక్త కార్యదర్శిగా నియమింపబడ్డారు.ఈ కార్యక్రమంలో మధుకర్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే అన్నివేళలా సంస్థ అండగా ఉ



ంటుందని అన్నారు. ఉచిత న్యాయ సలహాలకు, న్యాయ సూచనలకు మిర్యాలగూడ చర్చి రోడ్డు లోని ఉన్న హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో నడపబడుతున్న అడ్వకేట్ ఫర్ జస్టిస్ ది లీగల్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించవచ్చు అని అన్నారు.

# టీచర్- ఏ- వార్డెన్ గా విధులు?

- సబ్జెక్టుకి సపరేట్ టీచర్ లేరు
- గురుకులల్లోని సమస్యలను పరిష్కరించాలి
- పివైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశ్ ముఖి గ్రామంలోని గురుకుల పాఠశాలలో హాస్టల్ కి వార్డెన్ లేక , టీచర్ ఏ వార్డెన్ గా మారి రెండు డ్యూటీలు చేస్తున్నాడని, నైట్ టైం గేట్ వాచ్ మాన్ లేకపోవడం చాలా బాధాకరం అని పివైఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ ముఖి గ్రామంలోని గురుకుల పాఠశాలలో పిడిఎస్యూ, పివైఎల్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ఎన్నడూ లేనంతగా ఈ మధ్య కాలంలో గురుకుల విద్యార్థుల మరణాలు చూస్తున్నామనీ వీటికి కారణం ఆయా గురుకులాల్లో సరైన వసతులు లేకపోవడమే అన్నారు. పాఠశాల సమయం ఉదయం 7.30లకు ఉండడం వలన దూరం నుంచి వచ్చే ఉపాధ్యాయులు ఉదయం 5గంటలకే బయలుదేరి రావాల్సి వస్తుందని, చీకట్లో వారు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ఈ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడే ఆక్సిడెంట్లో చనిపోయాడని కాబట్టి పాఠశాల సమయం 9గంటలకు మార్చాలన్నారు. అదేవిధంగా వంట గదికి పైకప్పు సరిగ్గా లేకపోవడంతో కోతులు వంట వస్తువుల్ని పాడు




చేస్తున్నాయని టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వంట చేసే వారికి సమయానికి బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ప్రతి సబ్జెక్టుకి సపరేట్ టీచర్ లేరన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లోని సమస్యలపై దృష్టి సారించి వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతగళ్ళ నరసింహ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు

నాంపల్లి,డిసెంబర్,27(ప్రజా జ్యోతి):

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న




గ్రామపంచాయతీ వర్కర్స్ (సిఐటియు) టోకెన్ సమ్మె సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి పాల్గొని ప్రసంగించారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు, పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల, వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు, ప్రతి కార్మికునికి ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కార్మికుల సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు గాదెపాక మరియమ్మ, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల ఎల్లయ్య, సహాయ కార్యదర్శి అబ్బనబోయిన వెంకటయ్య, కోశాధికారి గంటపాక రవి, కొమ్ము గణేష్, తుమ్మలపల్లి జయపాల్ రెడ్డి, ఏదుళ్ళ వెంకటయ్య, గుండు అరుణ జిమ్మిలాల్ వంగూరి యాదగిరి, శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు ఏపూరి ఎల్లయ్య, రాపోతు నాగరాజు, రోశయ్య, లక్ష్మయ్య, సైదమ్మ, సులోచన, ఈరమ్మ, సిఐటియు మండల తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోవడం తీరని లోటు

మిర్యాలగూడ, డిసెంబర్ 27,( ప్రజాజ్యోతి ):
ఆర్థిక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి మాజీ ప్రధాని చిత్ర పటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా నెహ్రూ తర్వాత వరుగా 10 ఏళ్లు ప్రధానిగా చేసిన ఘనత మన మన్మోహన్ సింగ్ ది అన్నారు.1990 లో మన దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుపోతున్న సమయంలో ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలోని కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఆర్థిక సంస్కరణలుతీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఘనత మన్మోహన్ సింగ్ దే అన్నారు.ఆనాడు వారు చేసిన సంస్కరణలే నేటి దేశ ఆర్థిక పురోగతికి పునాదులు అని అన్నారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లోనిబడుగుబలహీనర్గాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చిన ఘనత వారిదేనన్నారు.మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కూడా వారు ప్రధానిగా ఉన్నప్పుడు వారి నేతృత్వంలో తీసుకున్న నిర్ణయమే అని అన్నారు.అలాంటి మహనీయుడి కీర్తిని రానున్న తరాలకు తెలియజేస్తూ వారి ఆశయ సాధనలో మనం అందరం నడుచుకోవాలి అని అన్నారు.ఇలాంటి మహనీయుడిని, ఆర్థికవేత్త నీ కోల్పోవడం మన దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్



నాయక్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ , తలకొప్పుల సైదులు, కాకునూరి బసవయ్య గౌడ్, రైతు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్

హాలియా,డిసెంబర్27(ప్రజా జ్యోతి) :

దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ హాలియా ప్రధాన సెంటర్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.భారత దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో గణనీయంగా కృషి చేశారని దేశం అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలని కొనియాడారు.గొప్ప ఆర్థిక వెత్తను కోల్పోయిందని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,పిల్లి ఆంజనేయులు,కౌన్సిలర్లు అన్నెపాక శ్రీనివాస్,తక్కెళ్ళపల్లి సైదులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, నెర్మట వెంకట్ రెడ్డి,ఎస్ టి సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహర్



మోహినుద్దీన్,మార్కెట్ డైరెక్టర్ గౌస్,పొదిల కృష్ణ,నకిరేకంటి సైదులు మాదిగ,పాంపాటి శ్రీనివాస్, ఎడవల్లి రంజిత్,రావుల వెంకటేశ్వర్లు,చందు నాయక్, మనోహర్,పిట్టల కొండలు,అఖిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు గా ముశం వేంకటేశ్వర్లు

హుజూర్ నగర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)
హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ముశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక సూర్యపేట జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన చేనేత ఐక్యవేదిక జిల్లా కమిటీ సమావేశంలో నూతన చేనేత ఐక్యవేదిక కమిటి నీ రాష్ట్ర కమిటీ సభ్యుల సమక్షంలో ఎన్నుకోగా ఆ కమిటీలో గౌరవ అధ్యక్షులు గా ముశం వేంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు. ముశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక అద్యక్షులు గ ఎంపిక కావడం పట్ల



హుజూర్ నగర్ నియోజకర్గ పద్మశాలిసంఘం అద్యక్షులు గుర్రం మార్కండేయ, కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## భౌతిక గాయానికి నివాళు లర్పించిన పలువురు నాయకులు

తుర్కపల్లి మండలం, డిసెంబర్ 27(ప్రజా జ్యోతి )

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుడిపాటి శేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి , మండల



వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, కర్రె వెంకటయ్య, ఎలగల రాజయ్య, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, పడాల శ్రీనివాస్, దేవరుప్పల ఐలయ్య ,గడ్డమీది రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మాకు న్యాయం చేయాలని “మాజీ సర్పంచ్ లు గాంధీ విగ్రహానికి వినతి”

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)

ప్రభుత్వం సర్పంచులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచ్ లు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు



మాట్లాడుతూ గ్రామలలో పలు అభివృద్ధి పనులు చేసిన ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వక, వడ్డీలు తెచ్చినా అప్పుల వారికి చెల్లించకపోవడంతో వేదింపులకు గురౌతున్నాం. కావున సర్పంచుల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులలో ఉన్నది. ఇప్పటికే కొంత మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి మాకు న్యాయం చేశాక గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మన్నె పద్మా రెడ్డి, గోడల ప్రభాకర్, యాకరి రేణుక నర్సింగ్ రావు, మట్ట బాలమణి సుదర్శన్ గౌడ్, రమావత్ రాములు నాయక్, నోముల ఎల్లారెడ్డి, వస్పరి పారిజాత మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్ కి ఘన నివాళులు

భువనగిరి,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణ%శీ% లోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద డా,మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా



పలువురు నాయకులు మాట్లాడుతూ విద్య,హక్కు చట్టం,ఆహార భద్రత,ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలను ప్రజా శ్రేయస్సు కొరకు అమలు చేసారని గుర్తు చేశారు. మాజీ ప్రధాని మృతి చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర విషాదం లో మునిగిపోయిందని అన్నారు. అదే విధంగా నేటి నుండి వారం రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్.మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ.పీసీసీ డెలిగేట్ తంగెళ్ల పల్లి రవికుమార్,బద్దం వాసు దేవ్ రెడ్డి.బర్రె జహంగీర్ ఈరపాక నర్సింహా,పడిగెల ప్రదీప్ ఎండీ మజర్,తాడూరి నర్సింహా గ్యాస్ చిన్న కూరగాయల శ్రీనివాస్ కూర శివ కుమార్,సాయి కిరణ్. కాళ్ళ స్వాతి,అక్తర్ ఎండీ కరీం సిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

**రైతు రుణమాఫీకి ఆద్యుడు**

**భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనదే**

**మాజీ ప్రధాని మృతికి పోచంపల్లిలో నివాళులు**

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్**

**పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్**

భూదాన్ పోచంపల్లి, డిసెంబరు 27 (ప్రజాజ్యోతి)

ఆర్థిక వేత్తగా, ఆర్థికమంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివి అని అవి ఎన్నటికీ ఈదేశం మర్చిపోదు అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ



చౌరస్తా వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అన్నారు. ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనది. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనది. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ పట్టణ అధ్యక్షురాలు మెరుగు శశికళ కొట్టం కరుణాకర్ రెడ్డి గునిగంటి వెంకటేష్ రావుల జంగయ్య కొండమడుగు రాజు ఇట్టామోని మహేష్ అజాస్ కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

✻ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్




**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** భారత మాజీ ప్రధాన మంత్రి,ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని,కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీగల నాయకుడిని కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు.అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టించిన ఘనత మన్మోహన్ సింగ్ అని ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,గోపాల్ పెట్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్,నాయకులు సుధాకర్, నరసింహారెడ్డి, షాహిద్ పాషా,ఫారుఖ్,మధు,మసూద్,గులాం హుస్సేన్, సోఫి, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

✻ కామారెడ్డి శాసన సభ్యులు
కాటిపల్లి వెంకట రమణ రెడ్డి




**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజా 0జ్యోతి):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని కామారెడ్డి శాసన సభ్యు లు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ మర ణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన అన్నారు. మన్మోహన్ సింగ్ దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు.మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరం. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది. దేశానికి మన్మోహన్‌సింగ్ అవిశ్రాంతంగా సేవలందించారని గుర్తు చేశారు. దూర దృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారనీ, ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకొచ్చారనీ, అనేక పదవులను మన్మోహన్ సమర్థంగా నిర్వహించారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా మన్మోహన్ కొత్త పుంతలు తొక్కించారని కొనియాడారు మన్మోహన్ సింగ్ అందించిన సేవలు చిరస్మరణీయమైనవని గుర్తు చేశారు.

## మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి);** భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం పట్ల భారతదేశ మొత్తం దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తుంది. ఈ సందర్భంగా పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను ప్రజలు మర్చిపోలేనియని, ఆయన ఆర్థిక రంగంలో ఎంతో అభివృద్ధి పరిచి .దేశానికి ఒక దిశ నిర్దేశించిన మహా నాయకుడు. ఈరోజు దేశం ఇంత ఆర్థికంగా అభివృద్ధి చెందింది అంటే కేవలం మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే. ఆయన మన భారతదేశానికి గొప్ప మహాశక్తి అని ఆయనను ఈ దేశ ప్రజలు ఎన్నడు మర్చిపోలేరని ఆయన చేయవల చేసిన సేవలను ప్రజలు మర్చిపోలేరని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ ,కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ ,రాజా గౌడ్, మాజీ కౌన్సిలర్ జమీల్ దోమకొండ శ్రీనివాస్ ,వలపుశెట్టి భాస్కర్ ,ఆరిఫ్ ,శంకరప్ప మధు ,లక్కపత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా పి. విజయ పాల్ రెడ్డి నియామకం



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా పి.విజయ్ పాల్ రెడ్డి నీ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి పూల బొకే ను అందించారు. ఇంతకు క్రితం హైదరాబాద్ రాజీవ్ స్వగృహలో పనిచేసారు.

# బిక్షాటన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి);** కామారెడ్డి జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా 18వ రోజు ఉద్యోగులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బిక్షాటన చెశారు. తమకు కనీస వేతనాలు లేవంటూ 18 సంవత్సరాల నుంచి పనిచేసిన ప్రభుత్వం తమ సేవలను గుర్తించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదని బిక్షాటన చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో, భవిత సెంటర్ విద్యార్థులకు విద్యా బోధనకు తాము దూరమై సమస్యల కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం అన్ని తెలిసినా తెలవనట్టు నటించడం విడ్డూరమన్నారు.నిజంగా ప్రజాపాలనైతే మహిళా ఉద్యోగులు రోడ్లను ఎక్కి భిక్షాటన ద్వారా నిరసన తెలిపిన ప్రభుత్వం యొక్క మొండ వైఖరి మానాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమను రెగ్యులర్ చేస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఏమైందని అడిగారు. 30 తేదీ న జరిగే క్యాబినెట్ సమావేశంలో తమ అంశాన్ని చర్చించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పైన పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు తమకు మద్దతు నిలిచాయని ప్రభుత్వం స్పందించకుంటే తమ సమ్మెను ఉధృతం చేసి మొత్తం విద్య వ్యవస్థను స్తంభింప చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్ మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు ,రాములు, సంతోష్ రెడ్డి,వనజ, శైలజ వీణ, లావణ్య, శ్రీవాణి,కాళిదాస్,కళ్యాణ్, సాయిలు,శ్రీను,రాజు, లింగం, రమేష్, సంధ్య,మాధవి 400 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళి



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. భారత మాజీ ప్రధాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్ను మూశారు ఆయన మరణం పట్ల ఆయన చిత్ర పటానికి ప్రభుత్వ సలదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పూలమాలవేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ,మన్ మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అన్నారు.ఆయన ప్రధానిగా ఉన్న హయాంలో తెలంగాణ రావడానికి సోనియా గాంధీతో పాటు సమాన హక్కు మన్మోహన్ సింగ్ ది అని గుర్తు చేశారు.దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు ఆర్థిక సందిగ్ధం లో ఉన్నప్పుడు తన సలహాల ద్వారా ఎన్నో దేశాలను ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాలకు దిక్సూచిగా నిలిచారని గుర్తు చేశారు.మన్మోహన్ సింగ్,2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా పనిచేశారు. ఈ సమయంలో కీలకమైన ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు.ప్రధానిగా నెహ్రూ, ఇందిరాగాంధీ, నరేంద్ర మోదీ తర్వాత అత్యధిక కాలం దేశ ప్రధానిగా ఆయన కొనసాగారు. మన్మోహన్ సింగ్ దాదాపు 33 ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యుడిగా సైతం కొనసాగారు. 1991లో రాజ్యసభలో అడుగుపెట్టిన మన్మోహన్ సింగ్.. ఆనాడు ప్రధానిగా పీవీ నరసింహారావు ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు.అలాగే ఆర్థిక శాఖలో సలహాదారుగా, కార్యదర్శిగా, ఆర్బీఐ గవర్నర్‌గా కూడా పనిచేశారు. 1991లో దుర్భర ఆర్థిక పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించడానికి మన్మోహన్ సింగ్‌ను రాజ్యసభకు పంపి ఆర్థిక మంత్రిగా చేశారు. పీవీ నరసింహారా వు,లిబరలైజేషన్, ప్రివలైజేషన్, గ్లోబలైజేషన్ పాలసీతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ దే,ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల ప్రైవేటీకరణ ద్వారా నాటి సంస్కరణలు చిరస్థాయిగా నిలిచి పోతాయి.1991 నుంచి 1996 వరకు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలోనే అత్యధిక జీడీపీ 10.2శాతం వృద్ధి రేటు నమోదవ్వగా.. వెనుకబడిన వర్గాలకు 27 శాతం సీట్ల కేటాయింపు జరిగిందిఅన్నారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళి



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. భారత మాజీ ప్రధాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్ను మూశారు ఆయన మరణం పట్ల ఆయన చిత్ర పటానికి ప్రభుత్వ సలదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పూల మాలవేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ,మన్ మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అన్నారు.ఆయన ప్రధానిగా ఉన్న హయాంలో తెలంగాణ రావడానికి సోనియా గాంధీతో పాటు సమాన హక్కు మన్మోహన్ సింగ్ ది అని గుర్తు చేశారు.దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు ఆర్థిక సందిగ్ధం లో ఉన్నప్పుడు తన సలహాల ద్వారా ఎన్నో దేశాలను ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాలకు దిక్సూచిగా నిలిచారని గుర్తు చేశారు.మన్మోహన్ సింగ్,2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా పనిచేశారు. ఈ సమయంలో కీలకమైన ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు.ప్రధానిగా నెహ్రూ, ఇందిరాగాంధీ, నరేంద్ర మోదీ తర్వాత అత్యధిక కాలం దేశ ప్రధానిగా ఆయన కొనసాగారు. మన్మోహన్ సింగ్ దాదాపు 33 ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యుడిగా సైతం కొనసాగారు. 1991లో రాజ్యసభలో అడుగుపెట్టిన మన్మోహన్ సింగ్.. ఆనాడు ప్రధానిగా పీవీ నరసింహారావు ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు.అలాగే ఆర్థిక శాఖలో సలహాదారుగా, కార్యదర్శిగా, ఆర్బీఐ గవర్నర్‌గా కూడా పనిచేశారు. 1991లో దుర్భర ఆర్థిక పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించడానికి మన్మోహన్ సింగ్‌ను రాజ్యసభకు పంపి ఆర్థిక మంత్రిగా చేశారు. పీవీ నరసింహారావు, లిబరలైజేషన్, ప్రివలైజేషన్, గ్లోబలైజేషన్ పాలసీతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ దే,ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల ప్రైవేటీకరణ ద్వారా నాటి సంస్కరణలు చిరస్థాయిగా నిలిచి పోతాయి.1991 నుంచి 1996 వరకు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలోనే అత్యధిక జీడీపీ 10.2శాతం వృద్ధి రేటు నమోదవ్వగా.. వెనుకబడిన వర్గాలకు 27 శాతం సీట్ల కేటాయింపు జరిగిందిఅన్నారు.

# గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ కార్యాలయం ప్రారంభం



**బంజారాహిల్స్,డిసెంబర్27(ప్రజాజ్యోతి) :** ఇమ్మిగ్రేషన్ అంతర్జాతీయ చట్టపరమైన విషయాలలో ప్రత్యేకత కలిగిన ప్రముఖ న్యాయ సంస్థ గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ కొత్త బ్రాంచ్ ను పార్క్ లో ఏర్పాటు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్, సుధా జైన్ సోషలైట్, నరేష్ ఎం గెహి ముఖ్యతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ ఎన్ ఎం గేహి మాట్లాడుతూ.. సంక్లిష్ట ఇమ్మిగ్రేషన్, అంతర్జాతీయ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే వ్యక్తులు, కుటుంబాలు వ్యాపారాలకు సమర్థవంతమైన, అత్యాధునిక న్యాయ సేవలను అందించడంలో తమ సంస్థ ముందుంటుందని పేర్కొన్నారు. భారత్, అమెరికా మధ్య ఇమ్మిగ్రేషన్ సంబంధిత వ్యవహారాలు, ఇబ్బందులు తొలగించి కుటుంబం, బిజినెస్, వ్యక్తిగతంగా వివిధ రకాల వీసాల సమస్యల పరిష్కారంలో గేహిస్ ఇమ్మిగ్రేషన్ ప్రత్యేకత చాటుకుంటుందని తెలిపారు. భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య అంతరాన్ని తగ్గించే తమ ప్రయాణం గేహిస్ ఇమ్మిగ్రేషన్‌కు ముఖ్యమైన మైలురాయి అని, ఎదుగుదల ఆవిష్కరణలు, అవకాశాలు అమెరికాకు అందించడంలో భారతదేశం ఎపుడు అగ్రగామిగా ఉంటుందని పేర్కొన్నారు. చదువు, బిజినెస్, గ్రీన్ కార్డ్, వ్యవస్థల బదిలీ, స్పోర్ట్స్ రిలేటెడ్‌కు సంబధిత హెచ్ 1బీ, ఎల్ఐఎ, ఈబీ5, ఈబి-1సి, ఈబి-1ఎ, పి వంటి పలు రకాల వీసాలు భారత్ అమెరికా దేశాలమధ్య భవిషత్తు, పురోగతికి మంచి తోడ్పాటు అని ఎన్ ఎం గేహి తెలిపారు. ఈ శాఖను ప్రారంభించడం మా సంస్థకు ఇమ్మిగ్రేషన్, అంతర్జాతీయ న్యాయ సేవల కోసం డిమాండ్ పెరుగుతున్నందున, మేము మా ఖాతాదారులకు అందుబాటులో ఉండటానికి మరిన్ని ప్రదేశాలలో సేవలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



**ధర్మపురి (డిసెంబర్ 27)ప్రజా జ్యోతి:** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ అని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు కూడా సోనియా గాంధీ, అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ,కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ స్థాయి నూతన కమిటీల నియామకం



**రామారెడ్డి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బూత్ లకు నూతన కమిటిలను నియమనించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు విట్టల్ , మండల అధ్యక్షులు ఈశ్వర్, కిసాన్ మోర్చా జిల్లా మెంబెర్ పందుల గోపి, మాజీ మండల అధ్యక్షులు గడ్డం ప్రసాద్, మండల కార్యదర్శి పూర్ణచందు,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గిద్ద వెంకన్న, కిసాన్ మోర్చా ఈసి మెంబెర్ నర్సారెడ్డి, కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు గాండ్ల సాయిలు,శక్తి కేంద్రం ఇంచార్జి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవు, బూత్ అధ్యక్షులు నర్సింలు, సందీప్,పందుల గోపి, గంగ మోహన్,దేమే సురేష్, లీగల్ సెల్ కో కన్వీనర్ శివ ప్రసాద్, మూదం హరీష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాన మంత్రి మాన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి ట్రస్ట్ సభ్యులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. కామారెడ్డి రెడ్డి బాంధవులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగార్తి చంద్రారెడ్డి మాట్లాడుతూ,భారతదేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోయిందని, ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. భారతదేశ ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు దేశానికి ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, కొలిమి భీమ్ రెడ్డి, నాగన్న గారి నరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎర్రవాటి లింగా రెడ్డి, సంగారెడ్డి, బాపురెడ్డి, అంజలి రెడ్డి, తో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డు గాని, లేదా డెబిట్ కార్డు గాని

✻ అపరిచితులకు ఇవ్వరాదు :
పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణము ఇందిరానగర్ కాలనీ కి చెందిన సిరిసిల్ల రాజు అనే వ్యక్తి, సిరిసిల్ల రోడ్డు లో ఉన్న ఎస్బిఐ ఎటిఎం కి వెళ్లి, డబ్బులు డ్రా చేద్దామని చూడగా, డబ్బులు రాకపోతే, అతని వెనకాలే ఉన్న గుర్తు తెలియని వ్యక్తి తాను డబ్బులు తీసి ఇస్తాను అని, ఇతని ఏటీఎం కార్డు తీసుకుని, డబ్బులు తీస్తున్నట్లుగా నమ్మించి, డబ్బులు రావటం లేదని వేరొక ఏటీఎం కార్డు ఇచ్చి అక్కడి నుండి వెళ్ళిపోయినాడు.. ఆ తర్వాత కొద్దిసేపటికి ఇతని ఫోన్ కి డబ్బులు విత్ డ్రా అవుతున్నట్లుగా మెసేజ్ లు రావడం తో వెంటనే బ్యాంక్ కి వెళ్లి, అతని కార్డు బ్లాక్ చేంచినాడు. మొత్తం మీద 40,000/- డ్రా అయినట్లుగా గ్రహించి, పీఎస్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు తెలిపారు.ప్రజలందరికీ ముఖ్యమైన విన్నపం ఏమనగా, ఎట్టి పరిస్థితుల్లో గుర్తు తెలియని వ్యక్తులకు మీ యొక్క క్రెడిట్ కార్డు గాని, లేదా డెబిట్ కార్డు గాని ఇవ్వకూడదు, అపరిచిత వ్యక్తుల సహాయంతో ఏటీఎంల వద్ద డబ్బులు విత్ డ్రా చేయకూడదని వాటి పాస్వర్డ్ లను కూడా ఎవరికి చెప్పకూడదని, అంతేగాక అనుమానస్పద వ్యక్తులు బ్యాంకుల వద్ద గాని, ఏటీఎంల వద్ద గాని కనబడినచో వెంటనే డయల్ 100 నెంబర్ కి కాల్ చేయాలని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**ధర్మపురి (డిసెంబర్ 27)ప్రజా జ్యోతి:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశి క్రిష్ణ అన్నారు.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆ యన సేవలను గుర్తుకు చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు.నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. తాత కాకా వెంకటస్వామి తో ఉన్న అత్యంత సన్నిహితమైన సంబంధాన్ని గుర్తుకు చేసుకున్నారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈసందర్భంగా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూన్నారు.



## భారత మాజీ ప్రధానికి ఘన నివాళులు

**తాండూరు డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:-** భారత మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికే తీరని లోటని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉత్తమ్



చంద్,సర్దార్ ఖాన్, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్,వెంకన్న గౌడ్,రాము,భీం సింగ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధానిగా, ఆర్థికవేత్తగా, గొప్ప రాజకీయ, సామాజిక నాయకులుగా దేశానికి ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీతో పాటు దేశానికీ కూడ తీరని లోటని,ఆయన మరణం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. మాజీ ప్రధాని ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## గ్రంధాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన తాండూరు నాయకులు

**తాండూర్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :**
తాండూరు మండలం చెంగోల్ మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం పలువురు గ్రామస్తులు



వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. శుక్రవారం రోజు బొంరాస్ పేట్ మండలం చౌదరి పల్లిలోని చైర్మన్ నివాసంలో కలిసిన నాయకులు వ్యక్తిగతంగ గతంలోని పరిచయాల కారణంగా చైర్మన్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ శ్రీనివాస్,దస్తయ్య, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## నవాబ్ పేట మండలం చించల్ పెట్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గమ్మ జాతర మహోత్సవాలు

**మోమిన్ పేట్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి ):**
పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర





సెక్రటరీ గణపురం ప్రసాద్, సాయి కుమార్ , వెంకట్ రెడ్డి , గ్రామ అధ్యక్షులు పాండు రంగా రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ , వైస్ ప్రెసిడెంట్ మొహమ్మదీన , ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ శైక్ తిప్పు సుల్తాన్ , వెంకటయ్య , నానచ్చరి వెంకట్ రెడ్డి , దశరథ్ రెడ్డి , ఎం వెంకట్ రెడ్డి , బీరయ్య , కొండ రెడ్డి , జి ప్రసాద్ , రాజేందర్ రెడ్డి , బాగారి రాజు , మద్దెల శ్రీనివాస్, ఎం గోవింద రెడ్డి , పి శ్రీశైలం , పులుసు మామిడి రాములు , డీ రవీందర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేడే28న ఎన్కతల శనీశ్వర ఆలయంల మార్గశిర కృష్ణ త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

### ఆలయ కమిటీ ఈవో నరేందర్

**మోమిన్ పెట్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి )**
ఈనెల 28న వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం ఎన్కతల శంకర్ భారతి మహారాజ్



ఆశ్రమంలో ఉన్న శ్రీ శనీశ్వర స్వామికి మార్గశిర కృష్ణ త్రయోదశి అనురాధకూడి నక్షత్రంతో వస్తుందని జ్ఞాతకరీత్యా శని దశ అంతర్దశలు అర్ధాష్టము అష్టము ఏలినాటి నుండి శని నడుచున్నదినా వారు తమ దోష నివారణ పూజలు ఎంచుకోవడానికి చాలా అరుగైన రోజని ఆలయ కమిటీ ఈవో నరేందర్ తెలిపారు ఇంత పవిత్రమైన రోజు చాలా సంవత్సరాలు తర్వాత వచ్చిన శ్రీ శనీశ్వర స్వామికి నల్ల నువ్వుల నూనె నల్లని గుడ్డ తో తైలాభిషేకం వేయిస్తే మనిషికి పట్టిన శని పోతుందని పురోహితులు చెబుతున్నారు ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఉచిత వైద్య శిబిరం త్రాగు నీటి వసతి శంకర్పల్లి మోమిన్ పేట సంగారెడ్డి హైదరాబాద్ నుండి స్పెషల్ బస్సులో సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు వివిధ ప్రాంతాల భక్తులు మార్గశిర కృష్ణా త్రయోదశి నాడు శనీశ్వరుని దర్శించుకొని తమ కోరికలు నెరవేర్చుకోవాలని ఆయన భక్తులకు సూచించారు

# ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం

- పుట్టగొడుగుల్ల వెలసిన బట్టీలు
- కన్నెత్తైనా చూడని అధికారులు
- కలప అక్రమ రవాణాకు అడ్డు ఏది?
- యాదేచ్ఛగా కలప అక్రమ రవాణా..
- పట్టించుకోని అటవీశాఖ అధికారులు

## బడికి వెళ్ళవలసిన చిన్నారుల చేతులకు మట్టి బురద

**చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 27 :** చౌడాపూర్ మండల పరిధిలోనీ కిష్టంపల్లి తండాలో ఓ ఇటుకల తయారీ కేంద్రంలో బాల కార్మికులు పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.బాల కార్మిక వల్లే ఇక్కడి బట్టిలో ఈ పరిస్థితి తయారైందన్న వాదనలు వినిపిస్తున్నారు.బట్టీల్లో కార్మిక చట్టాలు అమలవుతున్న తీరుపై తరచూ తనిఖీలు చేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా బాల కార్మికులకు విముక్తి కలిగించయినా వారికి విద్యాభ్యాసం అందించే విధంగా చొరవ చూపాలని



చట్టాలు పకడ్బందీగా ఉన్నా వాటిని అమలు చేసేందుకు ముందుకు వచ్చే వారు లేకపోవడంతో బట్టీల యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా చిన్నారులతో పనులు చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.బట్టీల్లో పని చేసే కార్మికుల కుటుంబాల పిల్లలకు విద్యనందించేందుకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి విద్యాబోధన చేయాలన్న నిబంధనలు ఉన్నాయి.వారికి విద్యనందించేందుకు ఇటుక బట్టీల నిర్వాహకులు ముందుకు రాకపోగా వారిచే పనులు చేయించుకుంటూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.వేకువ జామున 5 గంటల నుండి రాత్రి వరకు వాళ్లతో పనులు చేయిస్తూ బాలల హక్కులను కాలరాస్తున్నారని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. చిన్నారులతో అయితే తక్కువ జీతంతో పని ఎక్కువ చేయించుకోవచ్చన్న స్వార్థం



వ్యవహరిస్తుండడం విస్మయానికి గురి చేస్తోంది.ఒక్క మండల కేంద్రంలోనే కాకుండా బట్టీలు నిర్వహిస్తున్న ప్రతి చోట కూడా దాదాపుగా ఇదే పరిస్థితి తయారైంది.కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాల్సిన యంత్రాంగం బట్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని,కనీసం ఇక్కడ పనిచేస్తున్న

**వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కిష్టం పల్లి తండాలో కిషన్ నాయక్ అక్రమంగా ఇటు కాబట్టి దందా జోరుగా కొనసాగిస్తున్నారు. బడికెళ్లాల్సిన బాలల జీవితం ఇటుక బట్టీల్లోనే మగ్గిపోతోంది.పలక,బలపం, పెన్ను,పుస్తకం పట్టుకుని చదువుకోవల్సిన ఆ చిన్నారులు మట్టి కలుపుతూ ఇటుకలు తయారు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు.బడి మానేసిన పిల్లల కోసం ఓ వైపున'కస్తూరి భా' పాఠశాలలు తెరిచి,మరోవైపున 'మన ఊరు మన బడి' వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా బాలలు కార్మికులుగానే మిగిలిపోతున్నారు.**

స్థానికులు కోరుతున్నారు.

**కలప అక్రమ రవాణాకు అడ్డు ఏది... యాదేచ్ఛగా కలప అక్రమ రవాణా..**

కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది.టన్నుల కొద్దీ కలప ఇటుక బట్టీలకు తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి,గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు.రాత్రి,పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు,లారీల్లో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.ప్రతిరోజూ రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది.అధికారుల చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని,లేని పక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని



అంటున్నారు.విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు.అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

- దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో తెచ్చిన ఆర్థిక వేత్త
- ఘనంగా నివాళులర్పించిన పరిగి కాంగ్రెస్ నాయకులు

**పరిగి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**
పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పరిగి కాంగ్రెస్ నాయకులు





పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ మృతిపట్ల సంతాపం తెలిపారు.
ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని, కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని, భారత మాజీ ప్రధాని మేధావి రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతి రూపం అని అన్నారు. కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారని ఆయన మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, అనేం అంజనేయులు, చిన్న నర్సిములు, రామకృష్ణ, మహిపాల్, సత్యనారాయణ, కృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు ఏజాజ్, రామకృష్ణ రెడ్డి, సర్వర్, వెంకట్ రాంరెడ్డి, కుడుముల వెంకటేష్, జగన్, మల్లేశ్, రాజ పుల్లారెడ్డి, రామచంద్రయ్య, వెంకటేష్, నసీర్, శ్రీను, టౌర్యనాయక్, మాదవ్రెడ్డి, పర్వత్రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, యాదయ్య, రవికాంత్రెడ్డి, వేణుగోపాల్రెడ్డి, అనిల్, బాలు, గణేష్, రవి నాయక్, ఖాలిద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప టెంపుల్ లో మహా పడిపూజ

### హాజరైన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**నందిగామ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**



నందిగామ మండలంలోని అయ్యప్ప టెంపుల్ లో గురుస్వామి శ్రీ గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,హరిజివన్ స్వామి, లక్మయ్య యాదవ్ స్వామి,శేఖర్ స్వామి, కుమారస్వామి గౌడ్,అశోక్ స్వామి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### కార్యకర్తలతో కలసి క్యాంపు కార్యాలయంలో ఘన నివాళి

**నందిగామ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**
భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అందించిన సేవలు





చిరస్మరణీయమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. శుక్రవారం మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పటిష్టమైన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ప్రపంచ దేశాల సరసన దేశాన్ని అగ్రగామిగా నిలిపిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ను దేశ ప్రజలు ఎన్నడూ మర్చిపోరున్నారు. ప్రపంచం వచ్చిన రాజనీతిజ్ఞుడు, ఆర్ బి గవర్నర్ గా పనిచేసి దేశ ఆర్థిక అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పది అన్నారు. పార్టీలకు అతీతంగా ఆయన చేసిన సేవలను కొనియాడటమే ఇందుకు నిదర్శనం అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నందిగామ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**
ఖరీదైన వైద్యం అవసరమయ్యే ఆరోగ్య సమస్యలు, బంధుమిత్రుల ప్రాణ నష్టం, ప్రకృతి వైపరీత్యాల వంటి అనూహ్య సంఘటనల కారణంగా ఆస్తులు మరియు జీవనోపాధిని కోల్పోవడం, రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు మొదలైనవి



జరిగినప్పుడు ఆదుకోవడానికే ముఖ్యమంత్రి సహాయనిది ఏర్పాటు చేయబడిందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండల బూర్గుల గ్రామానికి చెందిన మంగలి గోపాల్, ఎస్ జ్యోతి, మరియు మధురపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ గౌడ్ మామిడిపల్లి కి చెందిన యం.రాజు శ్రీనివాసుల గూడకి చెందిన పి.అంజయ్య లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమం లో ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ మాచారం హరికృష్ణ గౌడ్, మధురాపూర్ మాజీ సర్పంచ్ బొమ్మ రంగయ్య గౌడ్ మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న మాధవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**బాలానగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**
భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన మెన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను ఒక గాడిన పెట్టిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేత బందీగ నర్సింహ, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, బాలానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షాద్ సోను, ఎం.శ్రీనివాస్, నరేష్, ఆలీమ్, ఖాదర్, రుక్ మొద్దీన్, అక్రమ్, జమీర్, శంకర్ గౌడ్, సోహెల్, జమీల్, ముస్తఫా, లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

**చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలోని గొప్ప ఆర్థికవేత్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పని చేశారు.దేశానికి ఆయన చేసిన సేవలు చీరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కోరుట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణం శ్రీనివాస రోడ్డులోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ



స్వీకారం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా మండలోజు పవన్, ఉపాధ్యక్షులుగా కత్తిరాజ్ శంకర్, వి.మారుతి, ప్రధాన కార్యదర్శిగా వనతడుపుల సంజీవ్, కోశాధికారిగా జి.శ్రీధర్, సహాయ కార్యదర్శిగా బి.సత్యం, సాంస్కృతిక కార్యదర్శిగా వి.సాగర్, ముఖ్య సలహాదారులుగా గుండోజి శ్రీనివాస్, వనతడపుల ఈశ్వర్, గుండోజి సత్యప్రసాద్, మంతెన చంద్రప్రకాష్, పవన్, వి,రమేష్, తదితర కార్యవర్గ సభ్యులు, ప్రమాణ స్వీకారం చేశారు.

# అయ్యప్ప జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**కోరుట్ల,డిసెంబర్ 27 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్టపై నిర్వహించే అయ్యప్ప జాతర మహోత్సవంలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే,జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు



హాజరయ్యారు. ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్,అర్చకులు పాలెపు రాము శర్మ పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాలెండర్లను ఆవిష్కరించిన మండల ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే

**ధర్మపురి (డిసెంబర్ 27)ప్రజా జ్యోతి :**



ధర్మపురి కౌన్సిలర్ జక్కు పద్మ రవి లు 2025 నూతన సంవత్సరాది క్యాలెండర్లను మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించినారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి సంతాపం

**కోరుట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి ప్రతినిధి**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పనిచేయడం లాంటిది మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని, కేంద్ర ఆర్థిక మంత్రిగా, భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి ఎన్నో సేవలు అందించారని పేర్కొన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావనీ, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంత పేద ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయనీ, ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కిందని కొనియాడారు. మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని, ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# చదరంగం క్రీడాకారున్ని సన్మానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):**
సీఎం కప్పులో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలో ఎంపికైన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ ను పెద్ద పెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శుక్రవారం శివ పల్లి లోని ఆయన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌడ్ ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కే శెట్టి రాఘవేంద్ర చదరంగం క్రీడాకారులు కేశెట్టి రిషిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి ప్రతినిధి**
మాజీ ప్రధానమంత్రి ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో జరిగిన సంతాప సభలో మాట్లాడుతూ దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా చేసిన సేవలు తీసుకొచ్చినఆర్థిక సంస్కరణలు ఆర్థిక పటిష్ట భారత్ గా రూపాంతరం చెందడానికి కారకులయ్యారని ఆ తర్వాత ప్రధానమంత్రిగా 10 ఏళ్లపాటు దేశానికి ఎనలేని సేవ చేశారని అన్నారు శ్రీ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇంతటి మేధావి మృతి భారతదేశ నికి తీరని లోటని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతమ్ రాజాం,నయీమ్ ,మ్యాకల నర్సయ్య , అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్ ,ఎంబేరి నాగభూషణం, వసీం ,వసీద్ , జిందమ్ లక్ష్మీనారాయణ, ఏ ఆర్ అక్బర్ , మున్ను ,షేక్ మొహ్మద్, తెడ్డు విజయ్, ఎడ్ల రమేష్ ,బోయిని నాగరాజ్ , సోగ్రాబి జ్ఎలిశెట్టి భూమరెడ్డి, బన్న రాజేష్, జాగిలం భాస్కర్, దండవేని వెంకటేష్, కోట గంగాధర్, ముజబిత్, అయూబ్, యూట్యూబ్



రాజు , రియాజ్ , నేము రి భూమయ్య, చిట్యాల లక్ష్మీనారాయణ, రిజ్వాన్, సోహైల్ , లింబాద్రి, తదితరులు ఉన్నారు

# పద్మశాలి భవన నిర్మాణానికి మంజూరు ఐనా 4లక్షల ప్రొసీడింగ్ పత్రం అందజేత

– గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను వివరించండి
– బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి

**మల్లాపూర్ డిసెంబర్ 27,ప్రజాజ్యోతి:**
ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోహకేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించాలని మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణం కోసం ఎంపీ లాండ్స్ నిధులనుండి 4 లక్షల మంజూరు కాగా దానికి సంబంధించిన హాప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లను గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలన్నారు.పద్మశాలి సంఘం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జగిత్యాల జిల్లా బిజెపి నాయకులు యాదగిరి బాబు,కోరుట్ల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, జగిత్యాల జిల్లా బీజేవైఎం ఉప అధ్యక్షుడు బైనా ప్రశాంత్,జగిత్యాల జిల్లా మహిళా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, చిట్టాపూర్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ దండగుల అంజిరాజు, బూత్ అధ్యక్షుడు ఇట్టడి శేఖర్, నవీన్, జీవన్, పద్మశాలి



సంఘం సభ్యులు చిట్టాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు అరిసెల్ల శ్రీనివాస్, క్యాషర్ జెల్ల జనార్దన్, సంఘసభ్యులు అందె సత్యనారాయణ,లగిశెట్టి ప్రభాకర్, అరిసెల్ల మనోహర్, దువ్వ నరేష్, కొండ గణేష్, దువ్వ నవీన్, జోగ ఆనంద్, గుమ్మడి మల్లేష్, గుమ్మడి నాగరాజు, కస్తూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తే గ్రామపంచాయతీలకు తాళం వేస్తాం..

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాజీసర్పంచులు...
అప్పులు చేసి గ్రామాల్లో తిరగలేకపోతున్నామని ఆవేదన...
సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలి...
పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్...
ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి...

**చిగురుమామిడి డిసెంబర్ 27:(ప్రజాజ్యోతి)**
:గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా మరిన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే తాము



నిర్మించిన గ్రామ పంచాయతీలకు తాళాలు వేస్తామని తాజామాజీసర్పంచులు శుక్రవారం స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మాజీసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీసర్పంచ్ ల ఫోరం ఆదేశాల మేరకు తమ సమస్యలను రాసి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ముందు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి,వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.గ్రామాలలో పలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇవ్వక,అప్పుల ఇచ్చిన వారికి వడ్డీలు కట్టలేక తీవ్ర వేధింపులకు గురవుతున్నామని,సర్పంచుల కుటుంబాలు చిన్న బిన్నమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం.సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని,పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని మాజీసర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న నినాదంతో తమ గ్రామాలను అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తే అధికారం రాకముందు మరో మాట గద్దెనెక్కాక మరొక మాట మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులను అవమాన పరుస్తుందని వారు ధ్వజమెత్తారు. తమకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా రాబోయే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని చూస్తే అడుగడుగునా అడ్డుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మాజీమండల అధ్యక్షుడు జక్కుల రవీందర్,సన్నీల్ల వెంకటేష్,గోలి బాపు రెడ్డి,నాగేల్లి వకుళా లక్ష్మారెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నరసింహారెడ్డి,చెప్యాల మమత శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**
భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ గారు అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు గారు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ గారిని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచులుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని విజయరమణ రావు గారు పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ గారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పన్నాల రాములు సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్ , చిలుక సతీష్, కల్లేపల్లి జానీ నరసింహ రెడ్డి, సంతోష్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దివంగత నేత మాన్మోహన్ సింగ్ కు వాకర్స్ నివాళి

**సుల్తానాబాద్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**
దేశ మాజీ ప్రధాని ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అసోసియేషన్ సభ్యుడు ఐల రమేష్ మాట్లాడుతూ దేశం అదోపతి లో ఉన్న సమయంలో ఆర్థిక శాఖ మాతులుగా పనిచేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన మేదా సంపత్తితో దేశ ఆర్థిక పురోభివృద్ధికి పాటుపడి దేశాన్ని అగ్రస్థానంలో



నిలిచారని కొని ఆడారు ఆయన మరణం దేశానికి తెలియని లోటని సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ తరపున రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, పెగడ పరశురామ్, అమిరి శెట్టి రాజలింగం, కొమురవెల్లి భాస్కర్, కొమరవెల్లి శ్రీనివాస్, పల్ల శ్రీనివాస్, వల్లాల రాజు, కొలిపాక రవీందర్, చొప్పరి సుమన్, కామని శ్రీకాంత్, ఉల్లెంగుల శ్రీనివాస్ ముస్తఫా, సిద్ధ తిరుపతి, కందునూరి కుమార్, మల్లేశం, ఎల్లయ్య, ప్రభాకర్ తదితరులున్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం

**సుల్తానాబాద్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



పడాల శ్రీరాములు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ట పరచడంలో మన్మోహన్ సింగ్ కృషి ఎనలేనిదని, పదేళ్లపాటు ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్. ఏజీపీ దూడం ఆంజనేయులు. న్యాయవాదులు పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి. బోయిని భూమయ్య, ఆవుల శివ కృష్ణ, సంతోష్ , రవికిరణ్, పృథ్వీ పాల్గొన్నారు.

# గర్రెపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సుల్తానాబాద్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ కల్లెపల్లి జానీ, బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ మాదాసు



వెంకన్న తదితరులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎలిగేడు మండలం శివపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడాది క్రితం తొమ్మిది గ్రామపంచాయతీలకు కూడలిగా ఉన్న గర్రెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్షను విజయరమణారావు సందర్శించి సంఘీభావం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గర్రెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. తొమ్మిది గ్రామపంచాయతీల ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గర్రెపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.


# వాసవి క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా అయితు రమేష్

## ప్రకటించిన జిల్లా నాయకులు

**జమ్మికుంట, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి :**
జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా నాయకులు ప్రకటించారు. వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా అయితు రమేష్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా గుడివాడ సతీష్ కోశాధికారిగా రేణికుంట్ల రాజును ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ పాత కమిటీ డిసెంబర్ 31 న ముగుస్తుందని నూతన కమిటీ జనవరి 1 నుండి బాధ్యతలు స్వీకరిస్తారని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.

**క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తాం..**

వాసవి క్లబ్ అభివృద్ధి కొరకు క్లబ్ సభ్యుల సహకారంతో ముందుకు కొనసాగుతామని ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. తమ పై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన వాసవి క్లబ్ సభ్యులకు



జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నూతన ఎన్నికైన అధ్యక్షుడు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ సతీష్, కోశాధికారి రేణికుంట్ల రాజు ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ తరపున విస్తృత సేవలు అందిస్తామని మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకినపల్లి శ్రీనివాస్ వ్యాంసాని రమేష్ గందె ప్రవీణ్ గంప సురేందర్ గంగాధర్ మంచాల రాంబాబు రావికంటి నీలకంఠం తదితరులు ఉన్నారు..

# నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల బొగ్గు లారీ బోల్తా

**టేకులపల్లి/ డిసెంబర్ 27,(ప్రజాజ్యోతి) :** టేకులపల్లి మండలంలోని తడికలపూడి రోడ్డు రాళ్లవాగు మోరిలో బాధ్యతలేని ఓనర్ వల్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల బొగ్గు లారీ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టీఎస్22టీ0472 నెంబర్ గల బొగ్గు లారీ స్టేషన్ తడికలపూడి నుంచి బొగ్గు



లోడు చేసుకుని వస్తున్న క్రమంలో రాళ్లవాగు వద్ద ఎదురుగా వస్తున్న ఖాళీ బండి అనుభవం లేని లారీ డ్రైవర్ ఇరుకు మోరి అని తెలిసి కూడా ఆగకుండా రావడం వల్ల ఎదురుగా వస్తున్న లోడ్ బండి అదుపు చేయలేకా రాళ్లవాగు మూరిలో పడడం జరిగింది. డ్రైవర్ కి స్వల్ప గాయాలు, తలకి గాయంతో పెద్ద ప్రమాదం నుండి బయట పడడం జరిగింది. అయితే బాధ్యత లేని లారీ ఓనర్ల్ అనుభవం లేని ఇద్దరు లారీ డ్రైవర్లను నియమించుకోవడం వలన లారీ ఓనరు తీర్చుకోలేని నష్టానికి కూరుకు పోయారు. రహదారి గుండా ఆ సమయంలో ప్రజలు ప్రయాణించకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే బొగ్గు లారీ బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు.

# త్రివేణి పాఠశాలలో మాజీ ప్రధానికి ఉపాధ్యాయుల ఘన నివాళి

**పాల్వంచ/డిసెంబర్ 27(ప్రజా జ్యోతి) :** పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ లో ఉన్న త్రివేణి పాఠశాలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు గణ నివాళి అర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. నేతాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పాఠశాలలోని ఉ




పాధ్యాయులంతా కలిసి పూలమాల వేసి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి ర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ మన్మోహన్ పట్ల సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ ఇంచార్జ్ జి. కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి

**పాల్వంచ/డిసెంబర్27(ప్రజా జ్యోతి) :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు



దేవీలాల్ నాయక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పాల్వంచలో దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించి సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, రాజకీయ దిగ్గజం, ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని, ఆయన చెప్పట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రపంచం వ్యాప్తంగా దేశానికి పేరు తెచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అర్జునరావు, మాజీ ఎంపీటీసీ గణేష్, యువజన నాయకులు అభి, అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

**ఇల్లందు/ డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి) :** ద
ేశ ప్రధానిగా డా. మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక మంత్రి, ప్రధానిగా డా. మన్మోహన్ సింగ్ దేశానికి ఎంతో సేవ చేశాడని పేర్కొన్నారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయని తెలిపారు. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని, ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి భీజం వేశారని పేర్కొన్నారు. ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఓ రాజనీతిజ్ఞుడిని, ఓ ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శి జాఫర్, ఆరేం కిరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జీవి. భద్రం, సుదర్శన్ కోరి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మహబూబ్, మాజీ మున్సిపల్ చైర్మన్ యదలపల్లి అనసూయ, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీలు మాయం కృష్ణ ప్రసాద్, పూనెం సురేందర్, నాయకులు నందకిషోర్, ఉల్లింగ సతీష్, గడిపల్లి స్వరూప, జానీ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత..

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి/డిసెంబర్27, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. శుక్రవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ స్వర్గీయులైనందున ఘనంగా వారి చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికీ పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారని పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, సమాచార హక్కు చట్టం వంటి కీలక సంస్కరణలకు పునాది వేశారు. విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఒకరు. దేశానికి ఆయన చేసిన సేవ,ఆయన రాజకీయం జీవితం,వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరనిలోటు. భారతమాత ముద్దుబిడ్డల్లో ఒకరైన మన్మోహను మనస్ఫూర్తిగా నిజమైన నివాళులర్పిస్తున్నాను అని కోరం కనకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు



కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల అధ్యక్షులు దేవానాయక్ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యా నాయక్, పోశాలు, బండ్ల శ్రీను, లక్ష్మయ్య, సంజయ్, హనుమంతు,శివాజీ, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన ఐఎన్ టియుసి నాయకులు

**కొత్తగూడెం సింగరేణి/డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ (92)మరణం పట్ల ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. సెక్రటరీ జనరల్ ఆదేశానుసారం మైన్స్, ఓపెన్ కాస్ట్, సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో నివాళులర్పించాలని ఆదేశం ఇవ్వడం తో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో, రుద్రంపూర్ ప్రగతివనం ఆవరణలో ఐఎన్టి యుసి నాయకులతో కలిసి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళు లర్పించడం జరిగింది. రజాక్ మాట్లాడుతూ ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.. మన్మోహన్ సింగ్



ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కె గౌస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, గోపు కుమారస్వామి, డి. శంకర్ బాబు, సిహెచ్.సాగర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘవిర ఐమంత్స్, పోశం శ్రీనివాస్, ఎం. కొమురయ్య , నాయకులు శ్రీమన్నారాయ ఇ, బి. గోపాల్, లెనిన్ బాబు, గజ్జి శ్రీనివాస్, మంగ రమేష్, క్రాంతి కుమార్, డి శ్రీనివాస్, కే కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, టి రమేష్, సీతారాం, సిహెచ్ నరేష్, దాసరి రవీందర్, మహమూద్, రెడ్డి బ్రదర్స్, రెహమాన్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్

**కొత్తగూడెం సింగరేణి/ డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి) :** కొత్తగూడెం ఏరియాలో ఉన్న జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎం. కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ అధ్యక్షతన సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటిరయూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అదికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. తొలుత ఎం. కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ కు ఏరియా జనరల్ మేనేజర్ పుష్పగుచ్చంతో స్వాగతించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ సెటిల్మెంట్ లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని అలాగే ఏరియా నందు ఉన్న ఎటువంటి కారణాల చేతనైన పరిష్కారం/ సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎంపిఎఫ్ కార్యాలయంలో సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలపై అవగాహన, పరిష్కార మార్గాలు తెలుస్తాయని చెప్పారు. అదేవిధంగా నూతనంగా ప్రవేశపెట్టిన సి-కెర్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో చేయాలని అలా ప్రాసెస్ చేస్తునప్పుడు వస్తున్నా అవాంతరాలను గురించి చర్చించారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ రిఫండ్, పెన్షన్ అమౌంట్ ను త్వరితగతిన వారి యొక్క బ్యాంకులలో క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను ,సూచనలను సీఎంపిఎఫ్ కమిషనర్ సూచించారు. కొత్త సీఎంపిఎఫ్ నామినేషన్ పత్రాలను మార్చడం జరిగినదని, మార్చిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఉద్యోగులకు అందజేయాలన్నారు. ఎవరైనా మార్చుకొని వారు ఉంటే వారు విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సీఎంపిఎఫ్ క్లైమ్ ను సి-కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపే ముందు వారి వివరములను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో పొందుపరచి పంపాలని అన్నారు. ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచాలని




దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి యొక్క నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్ , సీఎంపిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు, సంబంధిత సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో పాటు డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా, సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి చిరంజీవి, సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, మేనేజర్లు శ్యాంప్రసాద్, ఏం రామచంద్ర మురళి, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే. దేవదాస్, విజయ సందీప్, జి. సంఘమిత్ర, ఖలీల్, సిహెచ్ మౌనిక, ఆఫీసు సిబ్బంది సీనియర్ ఆసిస్టంట్ వి. వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్ , డిపార్ట్మెంట్ సంభందిత క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాయలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




నివాళులు అర్పించారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ హోదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.స్పీచ్ పాయింట్స్ దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది.మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించగా, అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారు. 2004 - 2014వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు.1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు.భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారు.దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది.ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు.ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరింది.ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారు.2008లో చారిత్రాత్మకమైన భారతదేశం - అమెరికా పౌర అణు ఒప్పందం పై సంతకం చేశారు.దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారు. అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే.ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారు.ఇప్పుడు అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డే అయింది.అన్నారు.

# మాజీ ప్రధానికి మృతికి మున్సిపల్ చైర్మన్, సిబ్బంది సంతాపం

**సత్తుపల్లి డిసెంబర్27 ప్రజా జ్యోతి:** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల, మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో సంతాపం



వ్యక్తం చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలను సరైన క్రమంలో పెట్టిన మహనీయుడని, రెండు పర్యాయాలుగా ప్రధానమంత్రి చేసిన మహోన్నతుడని, తన పరిపాలన నిజాయితీ, మంచితనం,సమర్థవంతంగా పనిచేయడం లాంటివి ఆయనను చూసి నేర్చుకోవచ్చని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు,సిబ్బంది ఉన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే మట్టా

## గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయాం

**సత్తుపల్లి డిసెంబర్27 ప్రజా జ్యోతి.** భారత మాజీ ప్రధాని,గొప్ప ఆర్థికవేత్త, భారతదేశాన్ని ఒక సరాళమైన మార్గంలో పెట్టి నడిపించిన మహోన్నతుడు, శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించడం తో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. జోహార్ మన్మోహన్ సింగ్ అంటూ నినాదాలతో ఆయనకు సంతాపం తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ



రెండుసార్లు భారత ప్రధానిగా చేసి,ఆర్థిక వ్యవస్థను, ఎం.జి.ఎన్ఆర్.ఈజీఎస్, ఆర్టిఐ యాక్ట్, ఆధార్ వంటి బృహత్తర కరమైన కార్యక్రమాలు రూపకల్పన చేసి చరిత్రలో నిలిచారని, నీతి నిజాయితీకి వారి పేరుగా పరిపాలన చేశారని, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆర్థికవేత్తగా వారికి సూచనలు,సలహాలు ఇచ్చి భారతదేశాన్ని సముచితమైన గాడిలో పెట్టారన్నారు. ఇలాంటి మహోన్నతుడ్ని కోల్పోవడం చాలా బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు,గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,రఫీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి భీమిరెడ్డి సుబ్బారెడ్డి,వంగరి రాకేష్,కమల్ పాషా, చల్లగుండ్ల కృష్ణయ్య, కంటే నాగలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేమ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి డిసెంబర్27 ప్రజా జ్యోతి.** వేంసూర్ మండల పరిధిలోని,మర్లపాడు గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రేమ విందు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవులకు అతి పవిత్రమైన పండుగ క్రిస్మస్ అని,ఆ పండుగ ప్రతి క్రైస్తవుడు సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రేమ విందుని ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతోనే ఈ విందును ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. క్రైస్తవులంతా ఐకమత్యంగా ఉండేందుకు, అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసేందుకు, ఈ విందు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు,కాంగ్రెస్నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.



# మన్మోహన్ కేబినెట్‌లో పనిచేయడం అదృష్టం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

మొదటిపేజీ తరువాయి..

మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం



భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు.

నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

మొదటిపేజీ తరువాయి..


అంతిమసంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూరదృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది. నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని పేర్కొంది. భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్థంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.



## అపోహలొద్దు... అనుమతులు ఉన్నయ్

- మిర్చి డెవలపర్స్ యాజమాన్యం
- పటాన్ చెరువు వెంచర్ పై ప్రకటన
- ఐఎన్ టియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుకి లీగల్ నోటీసులు

హైదరాబాద్, డిసెంబర్ 27(ప్రజజ్యోతి): పటాన్ చెరువు లో మిర్చి డెవలపర్స్ పైజరుగుతున్న దుష్ప్రచారాన్ని యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించింది. పటాన్ చెరువు ప్రాజెక్టుకు హెచ్ఎండిఏ, రేరా తో సహా అన్ని రకాల అనుమతులతో క్లియరెన్స్ తీసుకొని కట్టించుతున్నామని దీనికి





సంబంధించిన అన్ని అనుమతులు పత్రాలు ఉన్నాయని స్పష్టం చేసింది.. తమ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్న ఐ ఎన్ టి యు సి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆ ప్రకటనలో తెలిపింది. అంతే కాదు నరసింహారెడ్డి పై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది. నిరాధారమైన ఆరోపణలతో మిర్చి డెవలపర్స్ పరువు ప్రతిష్టలకు నరసింహారెడ్డి భంగం కలిగించారని, తద్వారా కొనుగోలుదారుల్లో భయాందోళన సృష్టించారని పేర్కొంది. నరసింహారెడ్డి పై చట్టపరమైన చర్యలకు ఇప్పటికీ మిర్చి డెవలపర్ లీగల్ టీం చట్టపరమైన చర్యలకు ఉపక్రమించినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.

## మాజీ ప్రధానికి నివాళులర్పించిన 28వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మి భర్త గజ్జల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన దేశానికి, కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. అంతేగాక



అనేక విప్లవాత్మక సంస్కరణలు చేయడంలో దేశంలోనే ఒక ఆర్థిక సంస్కరణ కర్తను కోల్పోయిందని అంతేకాక దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఈ కార్యక్రమంలో కందిమల్ల శీను అంకాల భద్రం పాలకొండ ఉపేందర్ వెంకటేష్ మరియు 28వ డివిజన్ నాయకులు పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## చిత్రంతో ఘన నివాళి అర్పించిన రామకోటి రామరాజు

ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది



రాయపోల్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరమణి అయన చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాప, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది. తనదైన ప్రతభ, జ్ఞానంతో భారత దేశానికి ప్రధానిగా అపూర్వ సేవలందించిన మహానీయుడన్నాడు. తెలంగాణ ప్రజల ఎన్నో దశబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ను నెరవేర్చింది మన్మోహనే అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ చిత్రాన్ని చిత్రించి ప్రార్థిస్తున్ననన్నాడు.

## అవినీతి వ్యతిరేక చర్యలపై వేగంగా స్పందించారు

సమాజ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు
మన్మోహన్ మృతికి సంతాపం ప్రకటించన అన్నా హజారే

రాలేగావ్ సిద్ధి,డిసెంబర్27(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ మృతికి ప్రముఖ సామాజిక కార్యకర్త, అవినీతి వ్యతిరేక ఉద్యమ నేత అన్నా హజారే సంతాపం తెలిపారు. ఆయన అవినీతికి వ్యతిరేకి అని, లోక్‌పాల్, ఇతర అవినీతి వ్యతిరేక చర్యలకు వేగంగా చర్యలు తీసుకున్న నేత అని కొనియాడారు. మహారాష్ట్రలో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జాతీయ వార్తా సంస్థతో హజారే మాట్లాడుతూ, పుట్టినవారికి మరణం తప్పదని, అయితే కొన్ని జ్ఞాపకాలు, వారసత్వం మాత్రం మిగిలి పోతాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు డాక్టర్ మన్మోహన్ సింగ్ కొత్త దిశను చూపించారని, దేశం, సమాజ సంక్షేమానికి సింగ్ ప్రాధాన్యతనిచ్చేవారని అన్నారు. లోక్‌పాక్ నిరసనలను చేపట్టిన సమయంలో తనను మన్మోహన్ చర్చలకు ఆహ్వానించారని, త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేవారని అన్నా హజారే గుర్తు చేసుకున్నారు. 'ఆయన అవినీతికి వ్యతిరేకం. లోక్‌పాల్, లోకాయుక్త చట్టాలకు సంబంధించి వెంటనే నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన ఎప్పుడు దేశం గురించి, ప్రజలకు ఎంత మెరుగైన సేవలందించాలనే విషయం గురించే ఆయన నిరంతరం ఆలోచించే వారు' అని హజారే పేర్కొన్నారు. భౌతికంగా మన్మోహన్ ఈలోకాన్ని విడిచిపెట్టినప్పుడు, ప్రజల మనసుల్లో ఎప్పటికీ జ్ఞాపకం ఉంటారని అన్నారు.

## దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మూడు అరుదైన ఆపరేషన్లు

మెడికల్ సూపరింటెండెట్ డాక్టర్ హేమరాజ్ సింగ్

దుబ్బాక, ప్రజా జ్యోతి

రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మూడు అరుదైనా ఆపరేషన్లు మెడికల్ సూపరింటెండెట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ఆధ్వర్యం లో డాక్టర్స్ బృందం ఆపరేషన్ చేయడం జరిగింది అని అన్నారు గడ్డమిది బాలవ్వ గ్రామం లింగన్న పేట రాజన్న సిరిసిల్ల జిల్లా,గత రెండు సంవత్సరాల నుండి కడుపు నొప్పి తో



బాధపడుతూ అనేక ఆసుపత్రులు తిరిగి దుబ్బాక ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తారని తెలుసుకొని ఆసుపత్రికి వచ్చి డాక్టర్ ను సంప్రదించగా ఆమెకు అన్ని వైద్య పరీక్షలు చేసిన తర్వాత కడుపులో పెద్ద ఓవరియన్ మాస్ గడ్డ ఉంది అని నిర్ధారించి 9కిలోల ఓవరియన్ మాస్ గడ్డను తొలగించారు మరొక్కరు పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన వెంకటవ్వ గత సంవత్సరం కడుపు నొప్పి తో బాధపడుతూ ఆసుపత్రికి వస్తే అన్ని పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసి 4,5కిలోల ఓవరియన్ సిస్ట్ గడ్డను తొలగించారు గంబీర్ పూర్ గ్రామానికి చెందిన మౌనిక, వయసు 24 సంవత్సరాలు, 6నెలల నుండి కడుపు నొప్పితో బాధ పడుతూ దుబ్బాక ఆసుపత్రికి వస్తే అన్ని పరీక్షలు నిర్వహించి సర్వయికల్ ఫైబ్రాయిడ్ గడ్డ ఉంది అని తొలగించారు ఆపరేషన్ చేసే గర్భసంచి కి అనుకోని ఉన్న సర్వయికల్ ఫైబ్రాయిడ్ గడ్డ 10%ఇ%5 గడ్డను మాత్రమే తొలగించామని తెలిపారు ఇలాంటి సమస్యలు ఉంటే మా దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించగలరని కోరారు ముగ్గురు పేషెంట్స్ ఆరోగ్యాంగా ఉన్నారు అని తెలిపారు ఈ ఆపరేషన్ చేయడంలో ఆరోగ్య శ్రీ సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు.

# 31వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## తిరుమలలో తెలంగాణ పట్ల నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..




ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పట్లో తమ దురదృష్టం వల్ల శ్రీశైలాన్ని కోల్పోయి ఆంధ్రాకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు.తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోందని , టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని మంత్రి కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967